THE ANDHRA PATRIKA - MADRAS

ఆంధ్రపత్రిక

6 పేజీలు వెల 1 అణా.

Regd. No. M. 111c | సంపుటం 40. సంచిక 265 | FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO | శనివారము 26-12-1953

బెంగాలులో నూనెగనుల త్రవ్వకానికై అమెరికా నూనెకంపెనీతో భారతప్రభుత్వ ఒప్పందం
—3 వ పేజీ

భారతదేశంపై దండయాత్రకు టిబెట్టులో సన్నాహ వార్తలు: పట్టిపని నెహ్రూ వివరణ
—2 వ పేజీ

అన్యరాష్ట్రాలకు ధాన్యం అక్రమరవాణా అరికట్టే జాగ్రత్త చర్యలు

"నందికొండ ప్రాజెక్టు జయప్రద నిర్వహణకు ప్రజాసహకారం అవసరం"

ఒంగోలు సభలో ముఖ్యమంత్రి ప్రకాశంగారి ఉద్బోధ

(స్వకీయ విలేఖరి)

ఒంగోలు, డిసెంబరు 25: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంపంతులుగారు నిన్న యిక్కడజరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఎన్నెన్ని మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టులు అవసరమో స్వయంగా తెలుసుకొనేందుకే ప్రస్తుతం పర్యటిస్తున్నానని చెప్పారు.

మేజరు ఇరిగేషన్ ప్రాజెక్టులను పంచవర్ష ప్రణాళికలో చేర్చేనిమిత్తం ప్లానింగుకమీషన్‌కు శిఫార్సు చేశామనిఅన్నారు.

నందికొండ ప్రాజెక్టు విషయం ప్రస్తావించి, యీ ప్రాజెక్టుకు 150 కోట్ల రూలు కావలసి ఉంటుందని, హైదరాబాదు, ఆంధ్రప్రభుత్వాలు చెరిసగం యీ ఖర్చు భరిస్తాయని, యీ ప్రాజెక్టు జయప్రదంగా అమలు జరగాలంటే, ప్రజాసహకారం అవసరమని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీ ప్రకాశంపంతులుగారు నర్సారావుపేటనుంచి, మొన్న సాయంకాలం 7-30 గంటలకు యిక్కడికి వచ్చారు. త్రోవపొడుగునా ప్రతి గ్రామంలోనూ, ప్రజలు ఘనస్వాగతమిచ్చి, పంతులుగారియెడ తమ భక్తి ప్రపత్తులు ప్రకటించారు. [illegible]

జపాన్-ఫార్మోజా మధ్య దీవులు జపాన్‌కు దత్తం

అమెరికా ఒప్పందం

టోకియో, డిసెంబర్ 24: జపాన్ నుంచి ఫార్మోజావరకూ వరసగా ఉన్న దీవుల సముదాయంలోని ఆమామీ-షోషిమా దీవులను జపానుకు ఇచ్చివేస్తూ అమెరికా నేడు ఒప్పందం చేసుకున్నది. అయితే వాటిని రక్షించే హక్కులను మాత్రం అమెరికా తనకే ఉంచుకున్నది.

జపాన్ దీవుల్లోకల్లా దక్షిణపు చివర ఉన్న క్యూషూ దీవికి ఈ అమామీ-షోషిమా దీవులు 200 మైళ్ళు దక్షిణంగా ఉన్నవి.

కర్నూలు, డిసెంబరు 24: ప్రాథమిక విద్యావిధానంగురించి పరిశీలక కమిటీవారు తయారుచేసిన నివేదికను ఆంధ్రప్రభుత్వ విద్యాశాఖవారు పరిశీలిస్తున్నారు.

పాక్ భారత సమస్యలపై ప్రధానుల సమావేశం

త్వరలో జరగాలని ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషనర్ గజ్నఫరాలీ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 24: భారత పాకిస్థానుల సంబంధాలగురించి చర్చించేందుకు ఉభయప్రధాన మంత్రులూ త్వరలోనే కలుసుకోవటం అవసరమని పాకిస్థాన్ హైకమిషనర్ గజ్నఫరాలీఖాన్ అన్నారు.

ప్రధాని నెహ్రూ ప్రజాసభలో విదేశాంగ విధానంగురించి చేసిన ప్రసంగంపై వ్యాఖ్యానిస్తూ ఆయన యీ సూచన చేశారు. ఈ రెండుదేశాలూ తమకున్న ముఖ్యతగాదాల విషయంలో సమాధానానికివావడం అత్యవసరం. [illegible]

యింకేదిగా వున్నదన్నారు. పాకిస్థాను కనక అమెరికా సైనిక సహాయాన్ని స్వీకరిస్తే, కాశ్మీర్ విషయంలోనూ, తదితర సమస్యల సందర్భంలోనూ కూడా ఉభయ దేశాలకు జరుగుతున్న సంప్రతింపుల సందర్భ, వాతావరణాలే మారిపోగలవని నెహ్రూ అనటం, ఈ విషయంలో భారతదేశ అభిప్రాయాన్ని అనుమానానికి అస్కారం లేకుండా స్పష్టం చేసిందియన్నారు. అయన చెప్పినదానినిబట్టి పాకిస్తాను అవ్వా కావాలి, బువ్వా కావాలి అనే ధోరణిలో అమెరికా సహాయాన్ని, భారతదేశ స్నేహాన్ని కూడా పొందలేదనేది స్పష్టమన్నారు.

ఇంతేకాక నెహ్రూ ఇంత దృఢంగా [illegible]

ఐదుసరిహద్దుజిల్లాల్లో ప్రత్యేకసిబ్బంది: జిల్లా సప్లయి ఆఫీసర్ల సమావేశ నిర్ణయం

'బెల్టు ఏరియా'కు పర్మిట్ పద్ధతిపై సప్లయి: రాష్ట్రంలో భూవసతి వుండి ఇతర రాష్ట్రాలలో నివసించేవారికి "పర్మిట్లు"

[ఆంధ్రపత్రిక విలేఖరి]

విజయవాడ, డిసెంబరు 25: హైదరాబాదు, మద్రాసు, మైసూరు రాష్ట్రాలకు అనుకొనిఉన్న ఆయా తాలూకాలను 'బెల్టు ఏరియా'గా ఏర్పాటుచేసి, పర్మిట్ పద్ధతిపైననే, ఆ ప్రాంతానికి ధాన్యం సరఫరా చేసుకోనీయవలెనని, నిన్న యిక్కడ జరిగిన, జిల్లా సప్లయి ఆఫీసర్ల సమావేశంలో నిర్ణయించారు.

చిత్తూరు, నెల్లూరు, అనంతపురం, కర్నూలు, కృష్ణా జిల్లాలలోనుండి, పొరుగురాష్ట్రాలకు ధాన్యం, బియ్యం దొంగతనంగా రవాణా కాకుండా నిరోధించేందుకు, ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలని నిర్ణయించారు.

ఆంధ్ర జిల్లాలనుంచి, కలెక్టరు అనుమతిపై మిగులు జిల్లాలైతే 100 టన్నుల చొప్పున, మిగతా జిల్లాలైతే 50 టన్నుల చొప్పున తరిపేలాలు మరమరాలు ఇతరరాష్ట్రాలకు యెగుమతి చేసుకోనీయవచ్చునని నిర్ణయించారు. [illegible]

[illegible] రాష్ట్రేతర ప్రాంతంలో నివసిస్తున్నవారు తమ పొలంలో పండిన పంట నుండి రోజు 1కి మనిషికి 16 ఔన్సుల చొ॥న తెప్పించుకొనుటకు వీలుగా పర్మిట్లు యివ్వడానికి నిశ్చయించారు. ఈ పర్మిట్ పైన ఆరునెలలకు ఒకసారి తెప్పించుకోవచ్చు. సమావేశానంతరం రెవెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డి గారు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రభుత్వం, యిరుగుపొరుగు రాష్ట్రాలకు ఎగుమతి చేయదలచిన కోటా మేరకు ధాన్యం రైతులే యిష్టపూర్వకంగా యిస్తారని అనుకొంటున్నాము, ఒకవేళ ఏ కారణంవల్లనైనా, ఆ కోటా లభించకపోతే, యితర మార్గాల ద్వారా ఆ కోటాను ప్రభుత్వం సేకరించవలసి వస్తుందని తెలియజేశారు.

తుంగభద్ర రోడ్ బ్రిడ్జి నిర్మాణ సమస్య

హైదరాబాద్‌లో వెంకట కృష్ణయ్యగారి చర్చలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, డిసెంబరు 25: నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన డిజైన్లూ, అంచనాలు మొదలైన పనులు ఉమ్మడిగా ప్రారంభించడం వాంఛనీయమా అనే విషయం గురించి హైదరాబాదు చీఫ్ ఇంజనీరుతో సంప్రదించడానికి గాను ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణయ్యర్ గారు ఇటీవల హైదరాబాదు వెళ్ళినప్పుడు తుంగభద్ర రోడ్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని కర్నూలు సమీపానికి మార్చే విషయంలో సమష్టిగా ప్రయత్నించే సమస్య గురించి కూడా హైదరాబాద్ హైవేస్ చీఫ్ ఇంజనీరుతో మాట్లాడినట్లు తెలుస్తున్నది. ఈ విషయం గురించి హైదరాబాదు ప్రభుత్వంతో [illegible]

చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకట కృష్ణయ్యర్

కర్నూలు, డిసెంబరు 25: చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకట కృష్ణయ్యరుగారు ఈనెల 28 వరకూ మద్రాసులో ఉంటారు.

మహిళాసంక్షేమశాఖ

కర్నూలు, డిసెంబరు 24: ఆంధ్రలోని మహిళా సంక్షేమకేంద్రాల కార్యక్రమాలను విద్యాశాఖ ఇన్‌స్పెక్టర్లు [illegible]

[illegible] సమాజంలో వెనుకబడినవారికి ఈ శాఖ ఇతోధికంగా సహాయపడాలనీ, వీలైనంత ఎక్కువమంది పురోభివృద్ధికి సహాయపడడానికి వీలుగా ఈ శాఖ పునర్వ్యవస్థీకరించబడుతుందనీ పంచాయితీశాఖమంత్రి నేడు పత్రికావిలేఖరితో అన్నారు. (పి.టి.ఐ.)

పదితో రైలుపడిపోయి 100 మంది దుర్మరణం

న్యూజీలెండ్‌లో ఘోరసంఘటన

వెల్లింగ్టన్, డిసెంబరు 25: క్రిస్మస్‌పండుగ వుత్సాహంతో ప్రయాణం చేస్తున్న యాత్రికులు క్రిక్కిరిసివున్న రైలుబండి ఒకనదిలో పడిపోగా 100 మందికి పైగా యాత్రికులు [illegible]

ఇంకాలో 152 మంది కన్పించకుండా పోయారు. 11 మంది శవాలు కన్పించాయి. తక్కిన వారిని ఆస్పత్రికి చేర్చారు.

కాసబ్లాంకాలో బాంబు పగిలి 16 మంది మరణం

[illegible]

"రష్యాపై డలెస్ దుష్ప్రచారం"

లండన్, డిసెంబరు 23: ఐసెన్‌హోవర్ అణుశక్తి బ్యాంకు ప్రతిపాదనపై రష్యా వైఖరిని గురించి అమెరికా విదేశాంగ మంత్రి డలెస్ దుష్ప్రచారం చేస్తున్నట్లు మాస్కో [illegible]

బ్రిటిష్ గయానాలో విమాన ప్రమాదం

[illegible]

బీహారులో రాడు ప్రమాదం

[illegible]

డేరాలకు సిమెంట్ చప్టాల నిర్మాణంలో జరిగిన దుండుగమారి వ్యాపారం

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

కర్నూలు, డిసెంబరు 25: కర్నూలులో భవనాల నిర్మాణం విషయంలో ఒక ప్లానూ మొదలైనవేమీ లేకుండా పని సాగించడంవల్ల ఎంతడబ్బు అనవసరంగా ఖర్చయినదీ ఇప్పుడిప్పుడే బయటపడుతున్నది. పదునుచెయ్యని సామాలు కొయ్యతో తయారైన ఫర్నిచర్ సామానులకు 120 వేల రూపాయలు వెచ్చించారనే దిలా ఉండగా, డేరానగర్ నిర్మాణానికి కూడా విపరీతంగా డబ్బుఖర్చు పెట్టారు.

ఈ డేరాలు నిర్మించబడిన బురదభూమిలో వానలవల్ల పడే పడక్రమభ్రత్వం రోడ్లు వేయించవలసి వచ్చిన సంగతి పాఠకులకు తెలిసినదే. డేరాలలో నేలను నివాసయోగ్యమైనదాన్నిగా రూపొందించడానికి సిమెంటు చప్టాలు నిర్మించారు. ఈ విధంగా డేరాలలో నేలను నివాసయోగ్యంగా చేయడానికిగాను ఒక్కొక్క డేరాకు సుమారు మూడువందల రూపాయలు వెచ్చించారు. ఇందుకుగాను గట్టిపునాదులు లేకుండా వేదికల వంటివాటిని నిర్మించారు. ఇక ఇప్పుడు ప్రభుత్వం ఉద్యోగులకు నివాసగృహాలు నిర్మించడానికిగాను యీ వేదికలను సిమెంటుచప్టాలను తీసివేయవలసి వుంటుంది ఈ విధంగా 700 కంటే ఎక్కువే సిమెంటుచప్టాలు, వేదికలు [illegible] తో నిర్మించబడినవంటగదులూ, స్నానాలగదులూ ఉన్నవి. వీటి ఖరీదుకూడా సుమారు ఎనిమిది వందల రూపాయలదాకా ఉంటుంది. ప్రభుత్వోద్యోగులకు ఇండ్లు, నిర్మించబడితే ఇవి కూడా నిరుపయోగం కాగలవు.

కర్నూలులో ధరలు

కర్నూలులో ధరలు విపరీతంగా మారుతున్నవి. రాజధానిని ఇక్కడినుంచి తరలించాలనే సమస్య అసెంబ్లీ పరిశీలనకు వచ్చినప్పుడల్లా ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నవి. రాజకీయ అనిశ్చయపరిస్థితి లాభాలు గార్జించాలనే దృష్టికి ప్రబల కారణమని స్థానిక వ్యాపారస్తులవచ్చు. అసలే కర్నూలులో పౌరసౌకర్యాలు తక్కువ.దానితో పాటు దొరికే ఆహారపదార్థాలలో చాలా భాగం కల్తీది. కొనడానికి చాలా తక్కువ ఆహారపదార్థాలు దొరుకుతవి. వాటి ఖరీదు చాలా యెక్కువ. కూరగాయల వ్యాపారం చేస్తామని ముందుకువచ్చేవారు కూడా రాజధానిలో తక్కువగా [illegible] స్తుంది. రోడ్లు నిర్మాణపు పనులలో తమిళ కార్మికులు ఎక్కువమంది తరుచు కనిపిస్తారు. ఈ ఆర్థిక దుందుడుకు మూడు కారణాలు కనిపిస్తవి. రాజధాని సమస్య పరిష్కారం కాకపోవడంవల్ల అనిశ్చిత పరిస్థితు లేర్పడినవి.

(3 వ పేజీ చూడుడు)

ఇండోచైనాలో వియట్నాం కొత్త దండయాత్ర

లావోస్ రాజధాని ఆక్రమణకు సంకల్పం

సైగాన్, డిసెంబర్ 24: అనేకవేలమంది వియట్మిన్ సైనికులు మధ్య ఇండోచైనాలోని పర్వత ప్రాంతంలో కుండా పశ్చిమాన థాయిలాండ్ సరిహద్దుల వైపుకు చడుస్తున్న [illegible]

స్తున్నారు.

ప్రస్తుతం లువాంగ్ ప్రబాంగ్‌కు 120 మైళ్ళు ఈశాన్యంగా డీయన్ బియన్ ఫూ దగ్గర ఉన్న వియట్మిన్ 316వ డివిజనుతో కలిసి ఈ సేనలు లువాంగ్ ప్రబాంగ్, వియన్‌టియాన్‌ల మీద చక్రబంధం ప్రయోగించవచ్చును [illegible]

కాకినాడ మంచినీటి సప్లయి ప్రణాళికకు ఋణ సేకరణ

—మున్సిపాలిటీ నిర్ణయం

కర్నూలు, డిసెంబరు 24: కాకినాడ మంచినీటి సప్లయి అభివృద్ధి ప్రణాళిక [illegible] పూర్తిచెయ్యడానికి కావలసిన డబ్బు [illegible] రెండులక్షలరూపాయల అప్పు ప్రజలవద్ద సేకరించాలని కాకినాడ పురపాలక సంఘం నిర్ణయించింది. ఈ నిర్ణయానికి ప్రజలు ఏమైనా అభ్యంతరాలు చెప్పదలచుకుంటే నేటినుంచి నెలలోగా వాటిని ప్రభుత్వానికి తెలియపరచాలి. [illegible] 1954 మార్చి 31 వ తేదీనాటికి కాకినాడ పురపాలక సంఘంవారు ఈ ఋణసేకరణ పూర్తిచెయ్యాలి. కాకినాడ పురపాలకసంఘంవారి మంచినీటి సప్లయి ప్రణాళికంతా పూర్తిగా అమలు జరపడానికి 14,04,000 రూపాయలు ఖర్చౌతాయని అంచనా వేయబడింది. (స్వవి.)

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ మార్గశిర బ॥ షష్ఠి
1953 సం॥ డిశెంబరు 26 శనివారం
శే॥ షష్ఠి సా 7-34 పూ॥ఫ రా 2-15
వర్జ్యం ప 8-33 ల 10-39 కు.
బ॥ సప్తమి డిశెంబరు 27 ఆదివారం
ఆ॥ సప్తమి రా 9-55 ఉ॥ఫ తె 5-6 వర్జ్యం
ప 10-16 ల 12-6 కు.

ఆంధ్రపత్రిక

శ్రీ విజయ సం॥ మార్గశిర బ॥ షష్ఠి
శనివారం

భారత విదేశాంగ విధానం

ఇదివరలో వలెనే, ఈ మా దేశంలో మా పార్లమెంటు సభలు భారతప్రభుత్వ వైదేశిక విధానాన్ని ఆమోదించినవి భారత వైదేశిక విధానంలో ఇటీవల మార్పులు ఏమీ రాలేదు కాని గత రెండు మూడు మాసాల్లో కొన్ని ప్రధాన సంఘటనలు జరిగినవి వాటి విషయంలో భారత ప్రభుత్వం కొన్ని అభిప్రాయాలను ప్రకటించింది. ఆ అభిప్రాయాలు భారత ప్రజల భావాలకు అనుగుణంగా వున్నవని నిరూపించుటకే ప్రధానమంత్రి తమ వైదేశిక విధానా...

మంత్రి తెలిపినట్లు, విదేశాంగ విధానాన్ని పూర్తిగా నిరసించలేదు. భారత ప్రభుత్వ వైదేశిక విధానంలో అపేక్షణీయము లైనవేమీ లేవు. భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొంది ఆరు సంవత్సరాలైంది. ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఇప్పటివ్వడేఫలోన్ముఖమౌతున్నవి. కొరియాయుద్ధం ప్రారంభం కావడంతో ఈ ప్రయత్నాలకు కొంత విఘాతం కల్గింది. ప్రపంచయుద్ధమే ప్రారంభమయ్యే పక్షంలో భారత ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలన్నీ ఆగిపోవలసి వుంటుంది. అంతేగాక ప్రపంచంలో కొన్ని రాజ్యాలుయుద్ధ సన్నాహాలుచేస్తున్నప్పుడు, అట్టి సన్నాహాల ప్రభావం ఇతర దేశాల ఆర్థికస్థితిపై వుండక తప్పదు. వీటన్నింటినీ గమనించే భారతదేశం శాంతి సాధనే ప్రధానలక్ష్యంగా పెట్టుకొని విదేశాంగ విధానాన్ని నిర్ణయించుచున్నది. ఆ కారణంవల్లనే ప్రధానమంత్రి నెహ్రూ భారత విదేశాంగ విధానం ప్రధానంగా జాతీయమైనదేనని ప్రజాసోషలిస్టు సభ్యులకు సమాధానంగా చెప్పారు.

పార్లమెంటులో విదేశాంగ వ్యవహారాలపై జరిగిన చర్చ ఫలితంగా పాకిస్థాన్-అమెరికా సైనిక ఒప్పందం గురించి ఇటు పాకిస్థాన్‌లోనూ అటు అమెరికాలోనూ పునర్విచారణ జరగగలదని ఆశించవచ్చును ...

గుంటూరులో హైకోర్టు స్థాపన ఆవశ్యకత

ముఖ్యమంత్రికి శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు గారి విజ్ఞప్తి

గుంటూరు, డిసెం 24 : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులు గారు మొన్న యిక్కడికి వచ్చిన సందర్భంలో, శ్రీ వడ్లపల్లి వెంకటలక్ష్మీ నరసింహారావు ఎం ఎల్ ఏ గారు, గుంటూర్లో హైకోర్టు యేర్పాటు చేయవలసిన అవసరం వివరిస్తు, ఒక విజ్ఞాపన సమర్పించారు

ఆ విజ్ఞాపనలో యీ దిగువ సంఖ్యా వివరాలు పొందుపరుప బడినవి

జిల్లా	సబ్ కోర్టులు	మున్సిఫ్ కోర్టులు	హైకోర్టు అప్పీలు 1950లో	1951
గుంటూరు	6	9	421	326
ఉ. విశాఖ / ద. విశాఖ	3	8	256	153
తూ. గో.	5	7	285	228
ప. గో.	4	6	267	169
కృష్ణా	5	6	196	186
నెల్లూరు	2	5	78	81
కడప		5	85	80
కర్నూలు	1	4	64	90
అనంతపురం	-	4	29	73
చిత్తూరు	2	7	69	105

గుంటూరు విశాఖ పట్నములకు ఆయా జిల్లాలనుండి దూరం

	గుంటూరునుంచి	విశాఖపట్నంనుంచి
ఉ. విశాఖ / ద. విశాఖ	287 మై॥	
తూ. గో.	112 ,,	125 ,,
ప. గో.	57 ,,	181 ,,
కృష్ణా	70 ,,	267 ,,
నెల్లూరు	156 ,,	376 ,,
కర్నూలు	261 ,,	481 ,,
కడప	373 ,,	610 ,,
అనంతపురం	302 ,,	589 ,,
చిత్తూరు	281 ,,	507 ,,

హైకోర్టు యేర్పాటు చేయడానికి యింకా గుంటూరుకు గల అర్హతలు ...

'ఇది మనదేశం అన్న భావం అవసరం'

యువరాణికి హోంమంత్రి కట్జూ ఉద్బోధ

కలకత్తా, డిసెంబరు 24 : 'ఇది మనదేశం ...

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎమ్. ఎస్. సి. డిగ్రీలు

రాజకీయ కారణాలు:

గుంటూరు హోమియోపతీ వైద్య విజ్ఞప్తి

"భారతదేశంపైదండయాత్రకుటిబెట్‌లో వైనా సైనికసన్నాహాలుచేస్తున్నదనేది పూర్తిగా నిరాధారమైనట్టిది"

— రాజ్యసభలో నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 24 : "భారతదేశంపై దండయాత్ర సాగించడానికి, దేశాన్ని జయించడానికి టిబెట్‌లో ఏవో ప్రయత్నాలు, సన్నాహాలు జరుగుతున్నా యనుకోవడం పూర్తిగా పొరపాటే" అని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటు రాజ్యసభలో విదేశాంగ విధానాన్నిగూర్చి మాట్లాడుతూ స్పష్టం జేశారు.

"నేను అటువంటివాటలు ఎప్పుడు నమ్మను. ఏవిధంగా ఆలోచించినా, అటువంటి ప్రయత్నం జరిగే వీలు, జరగడానికి వీలువున్నట్లు నాకేక్కడా అనిపించడం లేదు." అని కూడా ఉద్ఘాటించారు.

"అదీకాక టిబెట్టు సరిహద్దులో ఎట్టి సైనిక కేంద్రీకరణంగాని కొనసాగడం లేదని నా మనస్సులో నాకు రూఢిగా తెలుసు. అంతేగాక నాకు తెలిసిన సమాచారాన్ని బట్టి టిబెట్టులో సైనికమైన కార్యాలన్ని గూడా చైనా తగ్గించుకుంటున్నది. ఎందుచేతనంటే, అక్కడ వారికి తిండివసతులు కల్పించడం అసాధ్యం అయిపోతున్నది," అనికూడా అన్నారు.

... నుంచీ సడాలి అని ఆయన విశదం చేసారు.

కొరియా సమస్య

కొరియా వ్యవహారాలను గురించి మాట్లాడుతూ, అప్పట జరిగిన యుద్ధవిరమణ సంధిని అందులోవున్న అర్థాన్ని పురస్కరించుకొని ఆ అర్థం యొక్క పూర్వాపరాలను పురస్కరించుకొని వ్యాఖ్యానం చేయాలిగాని, లాహిరీపద్ధతిలో వ్యాఖ్యానం చేయడం తగదన్నారు. ఇక ఈ సమస్యను చర్చించడానికి ఫిబ్రవరి 9 వ తేదీనాడు సమితి ప్రత్యేకంగా సమావేశం కావాలా, అక్కరలేదా అంటే, ఇప్పుడు ఉత్పన్నమైన పరిస్థితినిబట్టి, సమితి ఈ విషయాన్ని చర్చించవలసి వున్నదని స్పష్టం చేసారు. ఇదే విషయాన్నిగూర్చి ప్రజాసభలో జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానంలో నెహ్రూ, కొరియాలోని మన సైన్యాలను గురించి ప్రస్తావించారు. అక్కడ ఈ ఖైదీల విషయం ఏమిటో తేలితేనేగాని మన సైన్యాలను ఉపసంహరించం. అట్లా ఉపసంహరించాలని సూచనలు చెయ్యడంగూడా ఎవరికీ సబబు కాదు అన్నారు.

అన్యరాష్ట్రాలకు ధాన్య అక్రమ రవాణా అరికట్టే చర్యలు

కలెక్టర్లకు ఆదేశం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, డిసెంబరు 25 : ఇతర రాష్ట్రాలకు వెళ్లేరోడ్లమీదుగా ఆహారధాన్యాలు రాష్ట్రేతర ప్రాంతాలకు తరలి వేయబడకుండా తగు జాగ్రత్తచర్యలు తీసుకోవలసిందిగా ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం కోరింది. ఆంధ్రనుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లే రోడ్లలో రాత్రి ఏడు గంటలనుండి ఉదయం ఆరు గంటల లోగా ధాన్యం, బియ్యం, జొన్నల రవాణాను ప్రభుత్వం నిషేధించింది ...

కరేన్లపై బర్మా విమానాల దాడి

రంగూన్, డిశెంబరు 24 : దక్షిణ బర్మాలో కరేన్ విప్లవకారుల ప్రధాన కేంద్రమయిన పాపున్ మీద బర్మా ప్రభుత్వ విమానాలు తీవ్రదాడులు జరిపినవని నేడిక్కడ తెలియవచ్చింది.

... తోడ్పడుతున్నారని బర్మా పత్రికలు ప్రకటించినవి. ఇది ఇంకా అధికార రీత్యా ధృవపడలేదు.

రంగూనుకు 40 మైళ్ల దూరంలో వున్న హంతవాడి ప్రాంతంలో ఒక గ్రామాన్ని కమ్యూనిస్టులు ఆకస్మాత్తుగా దాడిచేసి దోచుకున్నారు.

కరేన్లకు ఇంగ్లీషు టెక్నీషియన్ల సహాయం

కౌలుదారు భూస్వామికి చెల్లించే మక్తా నిర్ణయం

కౌలుదారి బిల్లులోని 9 వ క్లాజుపై వోటింగులో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

హైదరాబాదు, డిసెంబరు 24 : సంస్థాన శాసనసభలో ప్రధాన ప్రతిపక్షమైన పీపిల్సు డెమొక్రటిక్ ఫ్రంట్ సభ్యులూ, ఇద్దరు స్వతంత్ర సభ్యులూ నేటిదినం కౌలుదారిబిల్లు ...

నిన్న ప్రతికూలపక్షు సభ్యులు కౌలుదారీ సవరణ బిల్లులోని 9 వ క్లాజును విమర్శించారు.

ఈ క్లాజులో భూస్వామి కౌలుదారు నుంచి పొందే గరిష్ట కౌలును గురించి ...

9 వ క్లాజుపై తీవ్ర విమర్శ

పోలీసువారి అధీనం నుంచి ఇద్దరి పరారీ

భూసార రక్షణకు కేంద్ర సంస్థ స్థాపన

బొంబాయి ఆఫీసు నిర్మాణం

గుంటూరులో అధికారులతో ముఖ్యమంత్రి చర్చ

(స్వంత విలేఖరి)

అమెరికన్ నూనె కంపెనీతో భారత ప్రభుత్వ ఒప్పందం

బెంగాల్ నూనెగనుల త్రవ్వకం నిమిత్తం

న్యూఢిల్లీ, డిశంబరు 24: అమెరికన్ స్టాండర్డ్ పెట్రోలియం కంపెనీ అయిన స్టాండర్డ్ వాక్యూం ఆయిల్ కంపెనీతో భారత ప్రభుత్వం నేడు మరొక ఒప్పందం చేసుకున్నది. పశ్చిమ బెంగాల్‌లో నూనెగనుల పరిశోధనల వల్ల అక్కడ తగినంత నూనె లభించేట్లయితే దానిని త్రవ్వించటానికై ఈ ఒప్పందం ఉద్దేశించబడ్డది.

ఇందుకు కావలసిన డబ్బును భారత ప్రభుత్వం, స్టాండర్డ్ వాక్యూం కంపెనీలు కలిసి పెట్టుబడి పెడతవి. మొత్తం డబ్బులో మూడొంతుల భాగం కంపెనీ ఇస్తుంది. మిగిలిన పావు భాగాన్ని ఇండియా ప్రభుత్వం ఇస్తుంది. ప్రభుత్వం ఇచ్చే మొత్తం 2½ కోట్ల రూపాయలకు మించదు. ఈ భాగం కనీసం 10 వేల చ.మైళ్ల విస్తీర్ణంలో పరిశోధనలు జరపటానికి ఏర్పాట్లు చేస్తుంది. ఇవ్వవలసిన పనిని కంపెనీ నూతనంగా కలిసి చేస్తారు.

భారత ప్రభుత్వం బొంబాయి దగ్గర నూనె శుద్ధి కర్మాగారాన్ని స్థాపించే నిమిత్తం ఈ కంపెనీతో లోగడ ఒక ఒప్పందం చేసుకుని ఉన్నది.

ప్రేమ కలాపాలపై కంట్రోల్ అధికారం

ప్రభుత్వానికి లేదని మొరార్జీ దేశాయ్

బొంబాయి, డిశంబరు 24: రాష్ట్ర ప్రజల ప్రేమ కలాపాలపై తనకు ఎటువంటి కంట్రోలూ లేదని బొంబాయి ముఖ్యమంత్రి మొరార్జీ దేశాయ్ నేడు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రశ్నలకు జవాబిస్తూ అన్నారు.

"షోలాపూర్, నాసిక్ జిల్లాలలో ఇటీవల జరుగుతున్న అనేక హత్యలకు ప్రేమ వ్యవహారాలే ఎందువల్ల కారణమవుతున్నవి?" అని ఒక సభ్యుడు ప్రశ్నించారు. ఆ విషయమై ప్రభుత్వం విచారణ జరుపుతుందా అని నొక్కి నొక్కి అడగ్గా మొరార్జీ పై జవాబు ఇచ్చారు.

"ప్రజలు ప్రేమ కలాపాలపై ప్రభుత్వానికి కంట్రోలు అధికారం లేదు. ప్రేమ వ్యవహారాలవల్ల షోలాపూర్ జిల్లాలో 1952 లో 15 ఖూనీలు, గడచిన నవంబరు నెలవరకూ 22 ఖూనీలు జరిగినవి. నాసిక్ జిల్లాలో 1952 లో 20 ఖూనీలు, నవంబరు వరకూ మరి 7 ఖూనీలు జరిగినవి" అని ఆయన వివరించారు.

పక్తూనిస్థాన్ సమస్య

సరిహద్దు రాష్ట్ర ముఖ్యమంత్రి అభిప్రాయం

కరాచీ, డిశంబరు 23: పక్తూనిస్థాన్ సజీవ సమస్య కాదు అది యెప్పుడూ సజీవ సమస్యగా లేదు అని వాయువ్య సరిహద్దు రాష్ట్ర ముఖ్యమంత్రి సర్దార్ అబ్దుల్ రషీద్ ఖాన్ ఈ రోజు ఇక్కడ చెప్పారు.

పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ పాక్-ఆఫ్గన్ సరిహద్దులో దాడులు జరిగినట్లు నేను వినలేదు. మేము శాంతికాములము అని ఆయన అన్నారు.

ఎర్రచొక్కాలవారు చురుకుగా పని చేయడం లేదు. ఇష్టం వచ్చిన రోజుల్లో మాజీ ముఖ్యమంత్రి డా॥ ఖాన్ సాహెబు రాష్ట్రీయ శాసన సభకు అధ్యక్షులుగా ఎన్నికవచ్చు. అని ఆయన తెలిపారు.

పాకిస్థానుకు అమెరికన్ సైనిక సహాయం విషయమై అడగ్గా అందువల్లహాని యేమీ లేదని ఆయన సమాధానం చెప్పారు.

ఇటీ సహాయానికి వ్యతిరేకంగా [illegible] సుముఖులేనా అని అడగ్గా సుముఖులు కారని తెలుపు [illegible] కనిపించలేదని ఆయన అన్నారు.

నేపాల్ మంత్రివర్గ విస్తరణావకాశం

కఠమాండు, డిశంబరు 24: నేపాలు మంత్రివర్గంలో యింకా కొంతమంది మంత్రులను చేర్చుకొనే అవకాశమున్నదని నేపాలు ప్రధానమంత్రి ఈ వేళ యిక్కడ తెలిపారు. 'ఇందుకుగాను ప్రధాని ఎం. పి. కోయిరాలా నేపాలీ కాంగ్రెసుతో రాయబారాలు జరిపారు. ఈ రాయబారాలు పూర్తి అయినవి. నేపాలీ కాంగ్రెసు వాలుగురి పేర్లు సూచించింది. ప్రజాపరిషత్తుతోనూ, నేపాల్ నేషనల్ కాంగ్రెసుతోనూ రాయబారాలు జరుగుతున్నవి' అని జనరల్ మహావీర షంషేర్ అన్నారు.

నేపాలు పరిస్థితి పాటుకు వచ్చిందని, అభివృద్ధి స్కీములు అమలు చేయబడుతున్నవని షంషేర్ తెలిపారు.

ఆంధ్ర విద్యార్థి బృందం

నెహ్రూ ప్రభృతులతో సంభాషణ

న్యూఢిల్లీ, డిశంబరు 24: రాజమండ్రి ఆర్ట్సు కాలేజి విద్యార్థులు 32 రు ఇద్దరు ప్రొఫెసర్ల నాయకత్వమున [illegible] పర్యటనానికి వచ్చారు.

ఈ రోజ ఉదయం వారు ప్రధాని పండిత నెహ్రూగారిని కలుసుకున్నారు. డా॥ రాధాకృష్ణన్, శ్రీ అనంతశయనం అయ్యంగార్లను వారు యిదివరకే కలుసుకున్నారు.

ఈ విద్యార్థి బృందం భరతపూర్ [illegible] ఆగ్రాలను వీక్షించివచ్చారు. నేటిరాత్రి లక్నోకు బయలుదేరి వెళుతున్నారు. అక్కడినుంచి కలకత్తా వెళ్లతారు.

సంస్కృత పరీక్షలు

కర్నూలు, డిశంబరు 24: 1954 ఏప్రిల్ నెలలో సంస్కృత ఎంట్రెన్సు పరీక్షలు బందరు, నెల్లూరు, రాజమండ్రి, తెనాలి, తిరుపతి, విజయనగరం కేంద్రాలలో జరుగుతవని ప్రభుత్వం ప్రకటించింది.

[illegible]

దువ్వూరిసూర్యనారాయణగారికి సన్మానం

గుడివాడ పౌరులచే 2 వేల నిధి సమర్పణ

గుడివాడ, డిశంబరు 24: ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులలో, విశేష ఖ్యాతి గన్న శ్రీ దువ్వూరి వెంకట సూర్యనారాయణగారిని, మొన్న ఆదివారంనాడు పట్టణపౌరులు సన్మానించి, వారికి 2 వేల రూ. లు సమర్పించారు.

శ్రీ సూర్యనారాయణగారి ఆరోగ్యం ఉదయం యిక్కడికి రాగానే, నందలాది విద్యార్థులు పూర్వవిద్యార్థులు; ఉపాధ్యాయులు స్వాగతమిచ్చి, స్టేషనునుండి ఊరేగించి తీసుకొని వచ్చారు.

సాయంత్రం మున్సిపల్ హైస్కూలులో అడుసుమిల్లి నారాయణరావుగారి అధ్యక్షతన పెద్ద బహిరంగసభ జరిగింది. ప్రార్థనానంతరం స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ దుగ్గిరాల వీరరాఘవులుగారు అతిథులను పుష్పమాలాలంకృతులను చేశారు.

సన్మానసంఘ కన్వీనరు శ్రీ విడమర్తి సత్యనారాయణగారు తమ నివేదిక సమర్పిస్తూ, ఈ సన్మానమునకు ముఖ్యంగా కృషిచేసిన శ్రీ మండవల్లి బుల్లి రామయ్య, డా॥ ఎన్. విశ్వేశ్వరరావు, కె. ఎల్. నరసింహారావు, జి. వి. రాఘవులు, డి. స్వామినాథశాస్త్రి, టి. సత్యనారాయణగారలకు కృతజ్ఞత తెలిపారు. డా॥ నారాయణరావు, పిన్నమనేని లింగయ్య చౌదరి తలా 116/-లు మండా బుల్లి రామయ్య 100/-ఉపద్రష్ట పాపన్న శాస్త్రి 75/-లిచ్చినట్లు యథాశక్తి విరాళాలిచ్చారని, మొత్తం 2 వేల రూ.లు ప్రోగైనవని తెలిపి, ఆ నిధిని సూర్యనారాయణగారికి సమర్పించారు.

పూర్వ విద్యార్థి, ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలరు శ్రీ సూరి భగవంతంగారు, తెనాలి తాలూకా హైస్కూలు ప్రధానోపాధ్యాయులు వెంపటి పురుషోత్తంగారు, పినుమళ్ల సత్యనారాయణ చౌదరిగారు యింకా పలువురు శుభసందేశాలు పంపారు. భగవంతంగారు తమ సందేశంలో "సూర్యనారాయణగారివంటి ఉపాధ్యాయులు మరి కొద్దిమందయినా ఉన్నట్లయితే, యీనాటి విద్యావిధానం ఇంకా ఎక్కువ సౌష్ఠవంగా ఉండేదని నేను తరుచు అనుకొంటు ఉంటాను" అని అన్నారు.

సూర్యనారాయణగారి క్రమశిక్షణ తీవ్రత మరువజాలదని, శ్రీ వెంపటి పురుషోత్తంగారు తమ సందేశంలో పేర్కొన్నారు.

గద్యంలో శ్రీ బసవ కోటిలింగం పద్యంలో శ్రీ సుబ్బయ్య శాస్త్రిగారలు స్కూలుతరఫున సన్మాన పత్రం చదివారు. గన్నవరం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీమంచిరాజు నరసింహారావుగారు సభను ప్రారంభిస్తూ, ఉపాధ్యాయులను గౌరవించటం, మిమ్మల మీరు గౌరవించుకోవడమేనని, ఉపాధ్యాయులు శ్రీ సూర్యనారాయణగారి అనుభవాల్లో సగమైనా అంటే వారి వృత్తికే గౌరవం యిచ్చిన వాళ్లవుతారు అని అన్నారు.

తరువాత పౌరులతరఫున శ్రీ కె. వి. ఎల్. నరసింహారావుగారు స్వాగతపత్రం సమర్పించారు. పూర్వవిద్యార్థి శ్రీ బొడ్డపాటి వెంకటేశ్వరరావుగారు సన్మానపత్రం ఇంగ్లీషు పద్యముల రూపంలో సమర్పించారు. రిటైర్డు ప్రధానోపాధ్యాయులు శ్రీ తోటకూర సుందరరామయ్యగారు, రాచకొండ సాంబయ్యగారు, జి. వీరరాఘవులుగారు సూర్యనారాయణగారి శక్తిసామర్థ్యాలను శ్లాఘించారు.

అధ్యక్షులు ఎ. నారాయణరావుగారు, "శ్రీ సూర్యనారాయణగారు క్రమశిక్షణ విషయంలో అగ్రస్థానం వహించారు. ఆయన బోధనాశక్తి అపూర్వం" అని ప్రస్తుతించారు. బోధనాశక్తి అనుభవం సామర్థ్యాలమీద ఆధారపడి ఉంటుంది. అందువల్ల ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు రిటైరింగు వయస్సు ఉండరాదని ఎంతవరకు శక్తి ఉంటుందో అంతవరకు ఆ వృత్తిలో ఉండనీయవలెనని వీరు సూచించారు.

శ్రీ దువ్వూరి వెంకట సూర్యనారాయణగారు సన్మానమునకు కృతజ్ఞత తెలుపుతూ, యీ గౌరవం నాకు చేసింది కాదు. మీ యందున్న మంచి మీరే చేసుకున్నట్లుగా ఉన్నది న్యాయము, అవసరం అని తోచిన పని, ఎన్ని కష్టాలు వచ్చినా, వాటిని ఓర్చుకొంటూ ధైర్యంగా చేసేవాడిని" అని అన్నారు.

వందనాలతో సభ ముగిసింది. భరత నాట్య ప్రదర్శన జరిగింది. స్వ. వి.

ఏలూరులో పబ్లిక్ టెలిఫోన్ ఆఫీసు

హెడ్ పోస్టాఫీసులో ఏర్పాటు

ఏలూరు, డిశంబరు 22: పోస్టలు శాఖవారు "మీ కార్యాలయాలను పరిచయం చేసుకోండి" అను వారం జరుపుతున్న సందర్భంలో, ఏలూరు హెడ్ పోస్టాఫీసులో ప. గోదావరి జిల్లా కలెక్టరుచే నిన్న 24 గంటలూ తెరచిఉంచే పబ్లిక్ టెలిఫోన్ ఆఫీసు తెరవబడింది.

నిన్న ఉదయం జిల్లాకలెక్టరు, జిల్లా జడ్జి శ్రీ కె. బి. కృష్ణారావుగారు ఇతర పౌరప్రముఖులు పలువురు పోస్టల్ అధికారుల ఆహ్వానంమీద ఆఫీసును సందర్శించారు. పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ ఎం. హమీద్‌గారు, పోస్టల్ ఇన్స్పెక్టర్, పోస్టుమాస్టరుగారు అతిథులను ఆహ్వానించి పోస్టు ఆఫీసులో వివిధ భాగాలన్నింటినీ, అవి ఏవిధంగా పనిచేస్తాయో, ఎంత పనిచేస్తున్నాయో విశదంగా చూపించారు. ఏలూరు పోస్టాఫీసు రోజుకు 6000 పోస్టలు వస్తువులు (ఉత్తరాలు, బంగీలు) బట్వాడా చేస్తుందని తెలిపారు. తరువాత అతిథులను, ఏలూరు టెలిఫోన్ ఎక్స్చేంజికి తీసుకొనివెళ్లి అదిపనిచేసే విధానంకూడా చూపించారు. (స్వ. వి.)

ఏలూర్లో నాగిరెడ్డి గారికి పౌరసన్మానం

మున్సిపల్ ఛైర్మన్ల అధికారాలు విస్తృతం చేయాలని విజ్ఞప్తి

ఏలూరు, డిశంబరు 22: మ్యునిసిపాలిటీలలో అధ్యక్షుల అధికారాలను విస్తృతం చేసి, వార్డు, ఎగ్జిక్యూటివు అధికారుల మీద పెత్తనం కట్టించాలని, యింకా అనేక సవరణలు చేయాలని, ఏలూరు పురపాలక సంఘంవారి మధ్యాహ్నం ఆంధ్ర శాసన సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి ఎం. ఎల్. ఏ గారికి సమర్పించిన పౌరసన్మాన పత్రంలో తెలిపారు. పురపాలక సంఘాధ్యక్షులు దామరాజు వెంకటరావుగారు సన్మానపత్రాన్ని చదివి సమర్పించారు.

శ్రీ నాగిరెడ్డిగారు పురపాలక సంఘంవారి అభిప్రాయాలతో ఏకీభవిస్తూ ప్రస్తుత మునిసిపాలిటీల చట్టాన్ని సవరించ వలసిన అవసరం చాలా ఉన్నదని తామందుకు తప్పక ప్రయత్నిస్తానని అన్నారు.

మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ రాజనాల గోపాలరావునాయుడుగారు వందనాలు సమర్పిస్తూ, శ్రీ నాగిరెడ్డిగారి సేవానిరతిని ప్రశంసించారు. (స్వ. వి.)

కర్నూలులో 90 ఏండ్ల వృద్ధ స్త్రీ హత్య

కర్నూలు, డిశంబరు 25: ఈ పట్టణంలోని బండిమెట్ట ప్రాంతనివాసి తొంభై యేండ్ల వృద్ధ అయిన కోటి బసమ్మ అనే ఆమెను నేటి ఉదయం ఎవరో హత్య చేశారు. మెడమీద కత్తిపోటు నెత్తురు ముద్దగా నేటి ఉదయం ఆమె కనిపించింది. ఇండియన్ పీనల్ కోడ్‌లోని 302 వ నిబంధన ప్రకారం పోలీసువారు కేసు రిజిష్టరు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. (పి. టి. ఐ.)

[illegible]

రైల్వేల అభివృద్ధికి అమెరికా ఆర్థిక సహాయం

— ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ డిసెంబరు 24: అమెరికా భారత దేశానికి మొట్టమొదటి సారిగా రొఖ్ఖం రూపంలో, ఒక నిర్దిష్ట ప్రయోజనం కొరకు చేసే సహాయానికి సంబంధించిన ఒప్పందం పై ఇవ్వాళ సంతకాలైనాయి.

ఈ ఒప్పందం ప్రకారం అమెరికా మన దేశపు రైల్వేల పునరావాసం నిమిత్తం 10కోట్ల రూపాయలకు సమమైన డాలర్లను ఇస్తుంది. ఈ మొత్తాన్ని 1953-54 సాంకేతిక సహకార కార్యక్రమం క్రిందనే ఇస్తుంది. ఈ కార్యక్రమం క్రింద ఇదివరకు సాంకేతిక సహాయమే చేస్తూ వచ్చింది. ద్రవ్యం రూపంలో ఇవ్వటం ఇదే తొలిసారి.

ఈ సొమ్ముతో మనం విదేశాల నుంచి 100 డబ్ల్యు. జి. మెయిన్ లైన్ రైలు ఇంజన్లను, 2500 బ్రా. గే. వాగన్లను, 2500 మీటర్ గేజివాగన్లను కొనుక్కోవచ్చు. ఇందుకు 8. 2 కోట్ల రూ. లను భారత దేశం ఈ సామగ్రి రవాణాకు గాను కేటాయించుకుంటుంది.

ఇప్పుడు అమెరికా ఇచ్చే ఈ మొత్తం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మనకు సహాయంగా ఇవ్వతలచిన 89.1 మిలియన్లడాలర్లలో భాగమే, ఆ మొత్తంలో 60. 5 మిలియన్లు ఆర్థిక సహాయంగా 16.6 మిలియన్లు సాంకేతిక సహాయంగా, 12మి. ఈ కార్యక్రమానికి వలసిన ఇతర సౌకర్యాల నిమిత్తం కేటాయించి వున్నారు.

గొట్టావద్ద వంశధార ప్రాజెక్టు

—(o)—

ఆంధ్రప్రభుత్వ నిర్ణయం

['ఆంధ్రపత్రిక' విలేకరి]

కర్నూలు, డిసెంబరు 25: వంశధారా ప్రాజెక్టు నిర్మాణానికి గొట్టా తగిన స్థలమని ఆంధ్ర ప్రభుత్వ సర్వీస్ పబ్లిక్ వర్క్సువారు సిఫార్సు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మదనాపురంవద్ద నిర్మించేబదులు ఈ ప్రాజెక్టును గొట్టావద్ద నిర్మించినందువల్ల అంచనాలలోకాని, ప్రాజెక్టుకింద సాగు కాగల ఆయకట్టులోగాని ఆరేడా వుండబోదు.

పార్లమెంటు సభల సమావేశ సమాప్తి

5½ వారాల్లో దాదాపు 24 బిల్లులకు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 24: పార్లమెంటు ఉభయ సభలూ ఇవ్వాళ నిర్వధికంగా వాయిదా వేయబడ్డాయి.

ప్రజాసభ ఇవ్వాళ సభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో రాజ్యసభ సభ్యులు 7 గురికి స్థానమివ్వటానికి అంగీకరించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదన ప్రధాన మంత్రిచే చేయబడెను. ఆ పైన రాజ్యసభ ఆమోదించి పంపిన సభ్యుల అనర్హతా నివారణ బిల్లును ఆమోదించింది.

రాజ్యసభ ఇవ్వాళ వాల్లు సెస్సు బిల్లుపై చర్చ జరిపి, దానిని ఆమోదించి తిరిగి ప్రజాసభకు పంపింది.

పార్లమెంటు ఈ 5-వ సమావేశం 5½ వారాలు జరిగింది. ఈ కొలది కాలంలో 20 పైచిలుకు బిల్లులను ఆమోదించినా ఇంకా చాలా బిల్లులు మిగిలి పోయాయి. ఎత్తుకోవలసిన కొన్ని ముఖ్యమైన బిల్లులను ఎత్తుకోనేలేదు. ఇక మీదట శాసన కార్యక్రమాన్ని సరిగ్గా నిర్ణయించకపోతే, ఈ వ్యవహారంఇట్లాగేముందు కొండిగా వుండటంపర్యవసాయంగా ఆర్డినెన్సుల ద్వారా పంపాలన పాగటం సంభవిస్తుందని సభ్యులు అభిప్రాయ పడుతున్నారు.

ఈ సమావేశాలకు 18,000 మంది ప్రేక్షకులుగా వచ్చారు. విదేశాంగ వ్యవహారాల చర్చ నాడే 3000 మంది వచ్చారు.

కర్నూలు పురపాలక సంఘం బడ్జెట్

పరిశీలనకు ఉపసంఘ నియామకం

కర్నూలు, డిసెంబరు 24: 1953-54 వ సంవత్సరం రివైజ్ చేయబడిన బడ్జెట్‌నూ, 1954-55 వ సంవత్సరం బడ్జెట్ అంచనాలనూ పరిశీలించడానికిగాను నేటిసాయంకాలం స్థానిక పురపాలకసంఘ అవసర సమావేశం జరిగింది. సమావేశానికి ఛైర్మన్ ఎస్. నరసింహారెడ్డిగారు అధ్యక్షత వహించారు. బడ్జెట్ పరిశీలన ప్రారంభానికిపూర్వం కౌన్సిలర్ పి. హనుమంతరావుగారు బడ్జెట్‌లో చాలా తప్పులున్నవి కనుక, సమావేశం వాయిదా వయ్యాలని తీర్మానం ప్రతిపాదించారు. కమీషనరు పంపించిన నోటులో కొన్ని అర్థంలేని వాక్యాలున్నవనికూడా ఆయన అన్నారు. బడ్జెట్ లోటు ఏవిధంగా పూర్తిచేయబడనున్నదీ స్పష్టం కావడం లేదన్నారు. శ్రీయుతులు ఎమ్. మల్లయ్య, సి. రామిరెడ్డి, పి. పుల్లయ్యగారలు అడ్జర్న్‌మెంట్ తీర్మానాన్ని బలపరచారు. బడ్జెట్ అంచనాలను పరిశీలించి తగుసూచనలు చెయ్యడానికి ఛైర్మన్, వైస్ ఛైర్మన్, ఎమ్. మల్లయ్య, కె. రామకృష్ణారావు, ఎల్లయ్య, బి. నరసింహయ్య, డాక్టరు ఎ. కృష్ణారావు, ఎమ్. హుస్సేనప్ప, జె. శంకరయ్య, పి. రామయ్య, యాసీన్‌మియా, పి. హనుమంతరావుగారలతో ఒక ఉపసంఘం నియమించాలని సమావేశంలో తీర్మానించారు. బడ్జెట్‌ను పరిశీలించి ఈనెల 26 వ తేదీ ఉదయం పదిగంటలకు పురపాలక సంఘానికి నివేదిక పంపించవలసిందిగా ఈ ఉపసంఘాన్ని ఆ తీర్మానంలో కోరారు.

కడప మున్సిపల్ ఉపఎన్నిక

బంటుమిల్లి, డిసెంబరు 25: కడప పురపాలక సంఘమునకు, 8 వ వార్డునుంచి జరిగిన ఉపఎన్నికలో, జనాబ్ జీవన్ ఖాన్ గారు గెలుపొందినట్లుకమీషనర్ సీతారామయ్యగారు ప్రకటించారు. శ్రీ ఎస్. యూసఫ్ సాహెబ్ మృతివల్ల, యీ ఉప ఎన్నిక జరుగవలసి వచ్చింది.

గెలుపొందిన జీవన్ ఖాన్ గారికి 898 ఓట్లు, ప్రత్యర్థి హుస్సేన్ సాహెబ్‌కు 336 ఓట్లు వచ్చినవి. (స్వ. వి.)

మంత్రుల వేతనాల బిల్లుపై ప్రభుత్వమే సవరణతెచ్చే సూచన

కర్నూలు, డిసెంబరు 24: మంత్రుల వేతనాలను తగ్గించుచూ ఆంధ్ర శాసనసభ కిందటి సమావేశంలో ఆమోదించిన బిల్లు తిరిగి అసెంబ్లీలో పరిశీలనకు రాదని తెలుస్తున్నది. మంత్రుల నెల జీతం వెయ్యి రూపాయల నుంచి ఆయిదువందల రూపాయలకు తగ్గించుతూ ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సవరణను ఆంధ్ర అసెంబ్లీ కిందటి సమావేశంలో ఆమోదించింది.

ఆ బిల్లును అసెంబ్లీ పునః పరిశీలనకు పంపించే అధికారం రాష్ట్ర గవర్నరుకు ఉన్నది.

ఇప్పుడు వేతనాల బిల్లును అసెంబ్లీ పునః పరిశీలనకు పంపించే అవకాశం లేదు. కనుక వేతనాల తగ్గింపును తొలగించడానికి మంత్రివర్గం శాసనసభలో ఒక సవరణ ప్రతిపాదించవచ్చు. వేతనాల బిల్లును సవరించాలా లేదా అనే విషయం గురించి మంత్రివర్గం త్వరలో ఒక నిర్ణయానికి రాగలదనుకుంటున్నారు.

కిందటి శాసనసభా సమావేశంలో వేతనాల బిల్లు మీద అకస్మాత్తుగా జరిగిన వోటింగులో ఒకే ఒక్క ఓటు అధికంగా రావటంతో ప్రతిపక్షం [illegible] నెగ్గింది. ఆ తరువాత [illegible] ఆమోదించిన వేతనాలప్రకారం మంత్రి కంటే చీఫ్ పార్లమెంటరీ సెక్రటరీకే ఎక్కువ వేతనం వచ్చే అవకాశం ఉన్నది. పి. టి. ఐ.

డిటెన్షన్ విధానం

రద్దుచేయాలని ముఖ్యమంత్రికి విద్యార్థుల విజ్ఞప్తి

గుంటూరు, డిసెంబరు 23: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు యిక్కడికి వచ్చిన సందర్భంలో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సమ్మేళనం తరఫున, సమ్మేళనం అధ్యక్షులు శ్రీ ఎన్. వీరాచారి, కార్యదర్శులు శ్రీ వై. ఆర్. కె. రెడ్డి, కె. రామయ్యగారలు, ముఖ్యమంత్రికి విజ్ఞాపన సమర్పిస్తూ, డిటెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని కోరారు.

సెప్టెంబరు పరీక్షలందు ఉత్తీర్ణులైన విద్యార్థులు, జూన్ నెలవరకు ఆగనవసరంలేకుండా చదువు కొనసాగించే, అవకాశాలు, అన్ని కళాశాలలలోనూ కల్పించాలని కోరారు.

రాజాజీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన ప్రాథమిక విద్యావిధానాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రస్తుతం హరిజన విద్యార్థులకుమాత్రమే కల్పిస్తున్న సౌకర్యాలను, [illegible] విద్యార్థులందరికీ కల్పించాలని కోరారు.

రాయలసీమ కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధం చేయాలని కోరారు.

డేరాలు: కర్నూలులో జరిగిన దుబారా ఖర్చు

(1 వ పేజీ తరువాయి)

ప్రజోపయోగకర కార్యక్రమాలకు డబ్బు ఖర్చు పెడదామని స్థానికంగా డబ్బున్నవారు ముందుకు రావడం లేదు. రాజధాని నిర్మాణానికి ముందుగా కొంత డబ్బు వచ్చింది [illegible]. ఇక పరిస్థితులు ఇంకా కొంతకాలం కొనసాగితే త్వరలోనే కర్నూలులో అధికంగా అనారోగ్య పరిస్థితులు ఏర్పడగలవు.

"బంజరు భూములు పేదలకు ఉచితంగా యివ్వాలి"

తూర్పు కృష్ణా రైతు మహాసభలో అధ్యక్షులు వెంకటకృష్ణారావుగారి విజ్ఞప్తి

బందరు, డిసెంబరు 23: "ఆంధ్రలో 40 లక్షల ఎకరాల భూమికలదు. కుటుంబానికి 5 ఎకరాల చొ॥న పంచితే 8 లక్షల కుటుంబాలకు జీవనోపాధి కలుగుతుంది. ఆచార్య వినోబాభావే, భూదాన యజ్ఞంద్వారా అపూర్వమైన అహింసాయుత ఆర్థిక విప్లవాన్ని ప్రారంభించారు. ముందు ప్రభుత్వము వద్దనున్న బంజరు భూములను పేద రైతు కూలీలకు యిచ్చుటకు నిర్ణయించితే ఆవిప్లవానికి ఎంతైనా దోహదం కాగలదు. అందుచే బంజరు భూముల విషయమై ఆంధ్ర ప్రభుత్వము సత్వర పరిష్కారానికి పూనుకోవలెను" అని యీ సాయంకాలం బంటుమిల్లి గ్రామంలో, జరిగిన తూర్పు కృష్ణాజిల్లా రైతు మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ నుంగెలి వెంకటకృష్ణారావుగారు విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షులు తమ ఉపన్యాసంలో శివాయిజమా జమీదార్ల దుస్థితి వివరిస్తు యిలా అన్నారు: "ఒక్క కృష్ణాజిల్లాలో నే 250 వేల ఎకరాలబంజర్లుకలవు. దీనిలో సాగుకు లాయకైన చాలా భాగాన్ని బీద రైతు కూలీలు ఆక్రమించుకొని 10, 15 సం॥ రాల నుండి సాగు చేసుకొంటున్నారు. బంజరు భూముల విషయమై లోగడ ప్రకాశం గారు రెవెన్యూ మంత్రిగా ఉండగా ఒక ప్రణాళిక తయారు చేశారు. అంతలో కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా యివ్వడం వల్ల, అద్వైజరీ ప్రభుత్వం శాశ్వతపు పట్టాలివ్వడం మానివేసి, మాజీ సైనికుల నిమిత్తం భూములు కేటాయించారు. 1946 కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడగానే, బీదలకు పట్టాలిచ్చే విషయమై ప్రభుత్వానికి రాయబారాల ద్వారా విన్నవించాము. 1947 లో యీ సమస్యపై దృష్టి మరల్చింది. 1948 లో ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వు ప్రకారం అధికారి హారోల్పత్తికి సాగుక్రింద యిచ్చిన భూములనుండి బీదవాళ్లను తొలగించవద్దని సూచించారు. 1949 లో శాశ్వతపు పట్టాలిచ్చు విధానంపై ఆంక్ష తొలగింపబడింది. రాజకీయ బాధితులకు, మాజీ సైనికులకు, భూములు లేని పేద రైతులకు 5 ఎకరాల మాగాణిగాని, 10 ఎకరాల మెట్టగాని ఉచితంగా యివ్వవలెనని నిర్ణయించ బడింది. ఇంతలో 7-7-52 తేదీన రాజాజీ ప్రభుత్వం యీ పద్ధతిని పూర్తిగా మార్చివేసి బీదలకు అన్యాయం చేశారు. వారిచ్చిన ఉత్తర్వుల ప్రకారం శివాయి జమాదార్లు అతిరాపు రేటు కట్టాలి. లేనిచో వేలం వేయబడుతుంది. యీ పద్ధతి రైతాంగంలో చాలా ఆందోళన కలిగించింది. 1952 డిసెంబరులో జరిగిన దివి సీమ బంజరు మహాసభ, 1953 ఏప్రిల్‌లో జరిగిన దివిసీమ రైతు మహాసభలలో ఆందోళన చేశాము."

"ఇప్పుడు ఆంధ్రరాష్ట్రం వచ్చింది అనుభవజ్ఞులు రైతు నాయకులు శ్రీ కోటిరెడ్డిగారు నవ్యాంధ్రకు రెవెన్యూ శాఖా మాత్యులు అయినారు. బంజరు భూములను బీద రైతులకు ఉచితంగా యివ్వడానికి రెవెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు సముచితంగా నిర్ణయించగలరని విశ్వసిస్తున్నాము. మార్కెటు రేటు వసూలు చేయుట ఆపు చేసి బంజరు భూములను బీద రైతులకు యివ్వాలని వినతి చేస్తున్నాను."

బందరుతాలూకా సముద్రతీరంలో అనేక వేల ఎకరాల బంజరుభూమి ఉప్పుపంటనిమిత్తం కేటాయించి కేంద్రప్రభుత్వ అధీనంలోఉన్నది దానిలో చాలా భాగం వ్యవసాయ యోగ్యమైనది. ఆ భూములను కేంద్ర ప్రభుత్వంనుండి ఆంధ్ర ప్రభుత్వము తీసుకొని వ్యవసాయానికి యివ్వవలసిందిగా కోరుతున్నాను." భూసంస్కరణవిషయం ప్రస్తావించి ఆంధ్ర ప్రభుత్వం అఖిలభారతానికి ఆదర్శప్రాయమైన భూస్వామ్య సంస్కరణను చేయాలని అధ్యక్షులన్నారు.

బుడమేటిడైవర్షన్ స్కీము నుఉప్పుటేరు స్కీమును ప్రభుత్వం వెంటనే ఆమోదించి అమలుజరపాలని, గన్నవరం, దివి, బందరుతాలూకాల గుండా ప్రవహిస్తున్న గుండేరు మురుగు రైతులకు అపకష్టాలు కల్గిస్తున్నది, దీనికి యిరుప్రక్కలా గట్లను వేయించి, సముద్రములో కలయుచోట కాల్వ పెడల్పు చేయాలని, ఏటిమొగహంసల దీవి గ్రామముల మధ్య రెండు కృష్ణపాయల విటోగట్లలను కలుపుతూ సముద్రపుకట్టను వేయించవలెనని అధ్యక్షులు కృష్ణారావుగారు ఆంధ్రప్రభుత్వాన్ని అర్థించారు.

[illegible] బందరుతాలూకాలకు కమ్యూనిటీప్రాజెక్టు ఏర్పాటుచేయించాలని కోరారు. బందరు ఓడరేవును అభివృద్ధికి ప్రభుత్వం శ్రద్ధవహించాలని కోరారు.

ఇండో - చైనాలో

ఫ్రెంచి వైదీల విడుదల

హాంకాంగ్, డిసెంబరు 25: ఫ్రెంచి యూనియన్ సైన్యానికి చెందిన 237 మంది ఫ్రెంచి ఉత్తరాఫ్రికన్ యూరోపియన్ యుద్ధఖైదీలను తాము విడుదల చేసినట్లు వియత్నా రేడియో నేడు ప్రకటించింది.

ఉపాధ్యక్షుడు డా॥ రాధాకృష్ణ మద్రాసుకు రాక

మద్రాసు, డిసెంబరు 25: భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షులు డా॥ సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారు ఢిల్లీనుంచి విమానంలో ఇవాళ మధ్యాహ్నం మద్రాసు వచ్చారు. విమానం అరగంట ఆలస్యంగావచ్చినది. విమానంరాకం విమానాశ్రయంలో వారికిఘనమైన స్వాగతమివ్వబడింది. మద్రాసు మంత్రులు ఎ. బి. షెట్టి, కె. రాజారాం నాయుడు, శ్రీమతి, జ్యోతి వెంకటాచలం, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పా కాల వెంకట రాజమన్నారు, మద్రాసు మేయరు, షెరిఫ్, ఉద్యోగులు, రాయబార కార్యాలయాల ప్రతినిధులు పలువురు వచ్చారు. మంత్రి ఎ. బి. షెట్టిగారు స్వాగతమివ్వవచ్చినవారిని పలకరించారు. ఉపాధ్యక్షులు వారినందర్నీ కుశలప్రశ్న, కరచాలనము చేశారు. ఉపాధ్యక్షులకు కార్పొరేషను సభ్యులు పుష్పహారాలు సమర్పించారు. ఉపాధ్యక్షులు అక్కడచేరిన తన మనమరాండ్రను, మనుమలను పలకరించారు.

పత్రికలవారిని పలకరించిగా "నేను పత్రికలకు చెప్పేదేమీలేదు"అన్నారు.

అక్కడినుంచి ప్రభుత్వ అతిథిగృహానికి సంబంధించిన కారులో ఉపాధ్యక్షులు తమ బసకు వెళ్లిపోయారు. వారు రేపు రాత్రి కోయంబత్తూరు వెళతారు.

బడ్జెట్‌కు మద్రాస్ అసెంబ్లీ ఆమోదం

మదరాసు, డిసెంబరు 25: మదరాసు అసెంబ్లీ నిన్న సాయంత్రం 5 గంటలకు 1953-54 ఉత్తరార్ధ సంవత్సరం బడ్జెటును ఆమోదించడం పూర్తిచేసింది. ఉదయం విద్యాశాఖ డిమాండు చర్చ ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగిసి సభవారిచే ఆమోదింప బడింది. ఆపైని అన్ని డిమాండ్లను స్పీకరు వరుసగా ఓటుకు పెట్టగా సభవారు ఆమోదించారు.

అప్రోప్రియేషను బిల్లు శనివారం చర్చకు వస్తుంది.

విద్యాశాఖ డిమాండుచర్చ సందర్భమున ముఖ్య మంత్రి మాట్లాడుతూ భారత జాతి అభ్యున్నతి పొంది సంస్కృతి పురోభివృద్ధిపొందాలంటే విద్య చాలాముఖ్యమనీ, తాముతలపెట్టియున్న యీనూతన విద్యాస్కీము అలక్ష్య సాధనకు దోహద మొసగునే గాని ప్రభుత్వ సర్వీసుకు ప్రతిబంధకముగా యేమాత్రం ఉండజాలదని అన్నారు.

సభానాయకుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యంగారు ప్రసంగించిన మీదట డిమాండు ఆమోదింప బడింది.

ఆంధ్ర పోస్టల్ సర్కిల్ ప్రారంభోత్సవం

ఈనెల 30 న కర్నూలులో

కర్నూలు, డిసెంబరు 23: భారత ప్రభుత్వ రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ రాజబహద్దూర్ ఈనెల 30 వ తేదీన కర్నూలులో అధికారికంగా ఆంధ్రరాష్ట్ర తంతితపాలా శాఖకు ప్రారంభోత్సవం జరుపుతారు. ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు సభకు అధ్యక్షత వహిస్తారు. పి. టి. ఐ.

అఖిల భారత స్కౌట్ దళాల సమావేశం

హైదరాబాద్‌కు ఆంధ్ర ప్రతినిధుల పయనం

విజయవాడ, డిశంబరు 25: హైదరాబాద్‌లో జరుగనున్న ప్రథమ అఖిల భారత్ స్కౌట్స్, గైడ్సు జాంబురీకి అసిస్టెంటు స్టేటు కమీషనర్ ఎస్. లింగయ్య గారి నాయకత్వాన 60 మంది సభ్యులు 27 వ తేదీన బయలుదేరి వెళుతున్నారు.

ఆంధ్ర గవర్నరు ఆంధ్రశాఖకు అధ్యక్షులుగా ఉన్నారు. విద్యాశాఖా మంత్రి ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు స్టేటు చీఫ్ కమీషనర్ గాను, ఆంధ్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి గారు స్టేటు కమీషనర్ గాను వ్యవహరిస్తారు.

ఆంధ్రశాఖ డిసెంబరు 1 వ తేదీన అఖిల భారత సంస్థకు అనుబంధంగా ఏర్పాటు చేయబడింది. (స్వ. వి.)

కర్నూలు, డిసెంబరు 24: బందరు కృష్ణా జిల్లాలోని పెడన గ్రామానికి మునసబ్ హుస్సేన్ గారు ఖాజీ గా నియమింపబడ్డారు.

రాకపోకలు

మద్రాసు, డిసెంబరు 25: కోండ నాయుమూర్తిగారు నిన్న విమానంలో ఢిల్లీ వెళ్లారు.

[illegible] వెంకట్రావుగారు విజయవాడ వెళ్లారు.

భారత ప్రధానమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి జి. రాజగోపాలన్ గారు ఇవాళ మద్రాసు వచ్చారు.

జనపనార గుడ్డలనేతలో ఉపయోగించే ఆలోచన

కలకత్తా, డిసెంబరు 25: జనపనారను కొన్ని పద్ధతులవల్ల బలపరిచి, దానిని ఉన్నితో కలిసి గుడ్డలు నేయుటానికి ఇండియన్ సెంట్రల్ జూట్ కమిటీవారు ఆలోచిస్తున్నారు. ఈపరిశోధనలు జరపటానికి నాలుగు లక్షలు ఖర్చయే ఒక పథకాన్ని ప్రతిపాదించారు. ఇది సఫలమయితే నూలుతోనూ, పట్టులతోను వస్త్రాల పనులు మొదలైనవాటికి పనికొచ్చే గుడ్డలను తయారు చేయవచ్చును.

జనపనారను నడికి వేసే అవసరం లేకుండా, ప్లాస్టిక్ పదార్థాల సహాయముతో గుడ్డగా తయారుచేసే పద్ధతులను గురించికూడా ఒక పథకం సూచించబడ్డది. దీనివల్ల ఉత్పత్తి ఖర్చులు చాలా తగ్గుతవి.

సిటిని కిల్న్యుసే ఉప్పు వంటి సరుకులను, పంచదార తినేవేసే పదార్థాలను జనపనార సంచుల్లో పంపటానికి వీలుగా, ఆ పదార్థాలవల్ల నార చెడిపోకుండా ఉండటానికి ప్రత్యేక ప్రక్రియలు చేసే విషయమైకూడా పరిశోధనలు జరపాలని ఉద్దేశించబడ్డది. నారతో ఎలక్ట్రిక్ తీగలకు చుట్టేఇన్సులేటర్ సామగ్రి చేయటానికి కూడా పరిశోధనలు జరుగుతున్నవి.

రాష్ట్రాలపునర్నిర్మాణ సంఘం

కాలేశ్వరరావుగారి హర్షం

విజయవాడ, డిసెంబరు 24 — రాష్ట్రాల పునర్నిర్మాణానికి భారత ప్రభుత్వం ప్రత్యేకసంఘాన్ని నియమించినందుకు, విశాలాంధ్ర మహాసభాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావుగారు హర్షం ప్రకటించారు. ఈ సంఘసభ్యులు నిష్పాక్షికంగా వ్యవహరించి, ప్రజాభీష్టాన్ని తృప్తి పరచగలరని ఆశిస్తున్నానని హైదరాబాద్ సంస్థాన విభజన విశాలాంధ్ర, సంయుక్తకర్ణాటక బృహన్మహారాష్ట్రముల నిర్మాణం విషయమై ఆంధ్రులు, కర్నాటకులు, మహారాష్ట్రులు కలిసికట్టుగా ఏకగ్రీవంగా తమ వాదాన్ని యీ సంఘసభ్యులకు నివేదించాలని శ్రీ కాళేశ్వర రావుగారు సూచిస్తున్నారు.

ఛార్టర్డు అకౌంటెంట్సు విద్యార్థుల సంఘం

పై సంఘం మదరాసుశాఖ ప్రారంభోత్సవం రేపు 26-వ తేదీ మధ్యాహ్నం 3 గం॥ నెం. 334 లింగు శెట్టి వీధిలో జరుపబడుతుంది. భారత ఛార్టర్డు అకౌంటెంట్సు సంస్థ అధ్యక్షుడు శ్రీ యస్. వైద్‌గారు ప్రారంభోపన్యాస మొసగెదరు.

యోగాసనాల ప్రదర్శనం

శ్రీ నల్లగొండ రామచంద్ర రావుగారు అడయారు గాంధినగరు క్లబులో రేపు 26 వ తేదీ సా 5 గం యోగాసనాలు సూర్యనమస్కారాల ప్రదర్శన యిస్తారు.

కావలెను

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార, భారతిమాసపత్రికలను వారిస్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ ఏజెంట్లుకావలెను.

ఊరు	జిల్లా
1. పరుగుపాడు	నెల్లూరు
2. డా॥ చేపరి	గుంటూరు
3. పెదపాలెం	,,
4. ఎడ్లపాడు	,,
5. తొర్రేడు	ప. గోదావరి
6. CUTTACK	(Orissa)

మేనేజరు, ఆంధ్రపత్రిక.

కడప మున్సిపల్ ఇంజనీరు

బదిలీచేయాలని మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం

కడప, డిసెంబరు 21 : కడప పుర పాలకసంఘం ఇంజనీరును ఇక్కడి నుంచి బదిలీ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ శుక్రవారంనాడు జరిగిన ప్రత్యేక సమావేశంలో పురపాలకసంఘంవారు తీర్మానించారు. సభకు ఛైయిర్మన్ జనాబ్ రహీంఉల్లా గారు అధ్యక్షతవహించారు.

జనాబ్ వి. ఎస్. ఉమార్ సాహెబ్ గారి రిక్విజిషనను అనుసరించి ఈ సమావేశం జరిగింది. ఈ పురపాలక సంఘానికి ఆర్థికంగా నష్టం కలిగించే విధంగా నిబంధనలను పాటించకుండా ఈ పట్టణంలోని ఇండ్లలో పంపులు పెట్టుకోవడానికి అనుమతులను ఇంజనీరు ఇచ్చారని సమావేశంలో ఆరోపణలు చేయబడినవి.

కొంతసేపు చర్చ జరిగినతరువాత ఇంజనీరును ఇక్కడినుంచి వెంటనే బదిలీచేయవలసిందిగానూ, ఆయన చేసిన లోపాలనుగురించి దర్యాప్తు చేయించి వాటిని చక్కపరచవలసిందిగాను ప్రభుత్వాన్ని చీఫ్ ఇంజనీరును అర్థిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. తీర్మానాన్ని డి. సుబ్బన్నగారు బలపరిచారు.

అజీరో జన రాజంపేట వెళుతూ స్థానిక పరిపాలనాశాఖమంత్రి పి. తిమ్మారెడ్డిగారు ఇక్కడికివచ్చారు. పురపాలకసంఘ కార్యాలయం, ప్యాకెంజర్సు కౌలసీ, ఇటీవల పేవేయబడిన రోడ్డును మంత్రి తనిఖీ చేశారు. మున్సిపల్ ఇంజనీరుమీద చేయబడిన ఆరోపణలన్నీ నిజంకాదనీ, రోడ్ల నిర్మాణం కొంతవరకు సంతృప్తికరంగా ఉన్నాయని మంత్రి అన్నారు. (స్వ. వి.)

జమ్మలమడుగు హిందీ ప్రేమీ మండలి

జమ్మలమడుగు, డిసెంబరు 21: స్థానిక బాలికోన్నత పాఠశాల హాలులో శ్రీ కుండా రామయ్యగారి అధ్యక్షతను హిందీ భాషాభిమానుల సమావేశము నిన్న జరిగినది. సభను పురప్రముఖులు పలువురు విచ్చేశారు.

శ్రీ కుండా రామయ్య (అధ్యక్షులు) హిందీభాష నేర్చుట ఆవశ్యకంచ వలసినదనియూ, పురప్రముఖులందరు ముందుకొచ్చి పూర్తిగా సహకరించవలసినదనియు ప్రబోధించారు. దక్షిణాంధ్ర మండల హిందీ ప్రచారక శ్రీ చందర్ధుల అప్పన్న శాస్త్రి గారు హిందీభాషను క్రమబద్ధముగా ప్రచారము గావించుటకు, హిందీ ప్రేమీ మండలుల అవసరములను, హిందీయొక్క ప్రభుత్వ విధానమున్ను వివరించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ వరదా రెడ్డిగారును, లింగనమల రంగప్పగారును, తెలుగు పండితులు నరసింహాచార్యులు మొదలగువారు హిందీ ప్రాశస్త్యమును గూర్చి ప్రసంగించారు. తరువాత బోర్డు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు వరదా రెడ్డిగారు అధ్యక్షులుగా పదిహేను మందితో స్థానిక హిందీ ప్రేమీమండలి కార్యనిర్వాహక సమితి ఏర్పాటు గావించారు.

ఈ సమితికి శ్రీ కె. రామయ్య శ్రీరరసారెడ్డిగార్లు ఉపాధ్యక్షులుగను హిందీ-పండితులు శ్రీ జె. గంగిరెడ్డి, శ్రీమతి రాజేశ్వరమ్మగార్లు సహాయకార్యదర్శులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు. తర్వాత రాత్రి యెనిమిది గంటలకు అభినందనములతో సభ సమాప్తమైనది.

హిందీ హైపుర టింగు షార్టుహ్యాండు తరగతులు

విజయవాడ డిసెంబరు 22 : ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యదర్శి, ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు ఇట్లు వ్రాయుచున్నారు.

"హిందీ హైపురైటింగు, షార్టుహ్యాండు తరగతులు ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘ కార్యాలయములో విజయవాడలో జనవరి 1వ తేదీ నుండి ప్రారంభమగును. ఈ తరగతులలో చేరగోరువారు డిశెంబరు 31వ తేదీలోగా మా కార్యాలయమునకు దరఖాస్తులు పంపుకొనవలెను. విశారద పరీక్ష ప్యాసయినవారు మాత్రమే దరఖాస్తులు పంపవలెను.

వివరములకు సంఘకార్యాలయమునకు (విజయవాడ) వ్రాయవలెను".

తునిపట్టణ కాంగ్రెసు

తునిపట్టణ తాలూకా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం యీ నెల 11 న జరిగినది. పట్టణ కాంగ్రెసుకు అధ్యక్షులు-వంగవాటి రామయ్యగారు, ఉపాధ్యక్షులు- కొండపల్లి జగన్నాథరావుగారు, ప్రధాన కార్యదర్శి-శ్రీ రామమూర్తిగారు, సహాయకార్యదర్శి [illegible] [illegible] [illegible] కమిటీగా ఏర్పాటు గావింపబడినది.

కలకడ గ్రామానికి శ్రీ తిమ్మారెడ్డి రాక

కలకడ, డిసెంబరు 19: మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు తమ చిత్తూరు జిల్లా పర్యటన సందర్భంలో యిక్కడకు నేటి మధ్యాహ్నం వచ్చారు. అబ్దుల్ రహిమాన్, గంగరాజుగార్లు స్వాగతం యిచ్చారు. పిదప నడింపల్లిలో రైతు మహాసభ జరిగింది. శ్రీ తిమ్మారెడ్డిగారు సభను ప్రారంభిస్తూ రైతులు సాధ్యమైనంత వరకు శిస్తులు చెల్లిస్తూ ప్రభుత్వంతో సహకరించాలనీ, యీ గ్రామం దగ్గర ఒక కట్ట కాలువ నిర్మాణానికి గ్రామస్థులు ముందుకొస్తే ప్రభుత్వం కూడా సహాయం చేస్తుందనీ చెప్పారు.

బాహుదా ప్రాజెక్టు సభ

మంత్రిగారు సుండుపల్లి గ్రామానికి నేటి సాయంత్రం వచ్చారు. యం. రాజారెడ్డి ప్రభృతులు స్వాగతమిచ్చారు. శ్రీ వై. వి. మలిరెడ్డిగారి అధ్యక్షతన బాహుదా ప్రాజెక్టు మహాసభ జరిగింది. శ్రీ తిమ్మారెడ్డిగారు ప్రారంభిస్తూ యీ ప్రాజెక్టు సంగతి పరిశీలించి తగు సహాయం చేస్తామన్నారు.

గుట్ట పాలెంకు రాక

శ్రీ తిమ్మారెడ్డిగారు గుట్ట పాలెంకు రాగానే రైతులు జయ ధ్వానాలు చేశారు. పిదప శ్రీ పి. రాఘవన్ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ తిమ్మారెడ్డిగారు ప్రసంగిస్తూ యీ ప్రాంతంలో పూర్తిగా చెరువులు, బావులే ఆధారంగాఒట్టి వాటి మరమ్మతులకు, అభివృద్ధికి తగు శ్రద్ధ వహిస్తామని చెప్పారు.

గడమానిపల్లె రైతు మహాసభ

శ్రీ తిమ్మారెడ్డిగారు యీ గ్రామంలో జరిగిన రైతు సభలో ప్రసంగిస్తూ నీటి వనరులు, విద్యుచ్ఛక్తి, పరఫరా జరగాలంటే ప్రభుత్వానికి పూర్తి సహకారమివ్వాలని విజ్ఞప్తి చేశారు.

మేదికుర్తిలో స్వాగతం

ఈ గ్రామంలో జరిగిన మేదికుర్తి ఫిర్కా రైతు మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ తిమ్మారెడ్డిగారు ఏటి కాల్వల మరమ్మతు విషయం శ్రద్ధ వహించగలమన్నారు. రైతు కూలీలను సంఘటిత పరచాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

పుత్తూరు ఆంధ్ర కళాపరిషత్తు ప్రారంభోత్సవం

పుత్తూరు, డిసెంబర్ 20: ఆంధ్ర రాష్ట్ర స్థానిక శాఖామాత్యులు గౌ॥ పి. తిమ్మారెడ్డిగారు ఈ నెల 17 వ తేది పుత్తూరు ఆంధ్రహాలులో పైపరిషత్తు ప్రారంభోత్సవం జరిపారు.

పరిషత్తు అధ్యక్షులు శ్రీ సుదర్శన దర్శిగారు స్వాగతమిచ్చారు. కాస్మాపాలిటన్ నగర సంస్థానములోని ప్రాచీనకళాకారుల పునరుద్ధరించి; నవీన కళల ప్రోత్సహించి; నవ్యాంధ్ర సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడు టయే పరిషత్ ధ్యేయమన్నారు. "ఇది ఒక క్లబ్బు వంటిది. కళారాధనద్వారా ప్రజాసేవ చేయు విద్యార్థులు, విద్యాభిమానులతో కూడిన సమితి ఇది" అని చెప్పారు. త్వరలో శాంతోత్సవములు జరుగుననియు అందు నాట్యము, నాటకములు, చిత్రలేఖన, శిల్పకళా ప్రదర్శనములు పరిషత్తు యాజమాన్యమున ఏర్పాటు చేయబడుననియు చెప్పారు.

మంత్రిగారు తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతను తెలిపారు. కళ దైవాంశమనియు, కళారాధనవల్ల దైవభక్తి కలుగునని చెప్పారు. తాను విద్యార్థిగా నుండునపుడు నాటకాల్లో స్త్రీ పాత్రలను ధరించేవాడిననీ, నేడు సభలలో సభా పిరికితనములేక అనర్గళంగా తన భావాల్ని చెప్పే భాగ్యం తనకు లభించటానికి పునాది ఆ నాడు నాటకాల్లో పాల్గొనడమేనని జీవితంలో ఏ రంగంలో ప్రవేశించినా లలితకళలు, విజ్ఞానాన్ని వినోదాన్ని కలిగించి ఆహ్లాదసౌఖ్యాల్ని అందజేస్తుందని పరిషదభివృద్ధికి ఎల్లరు తోడ్పడవలెనని విజ్ఞప్తిచేశారు.

బాలికలు నాట్యముచేశారు, జనగణమన జాతీయగీతంతో సభా కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

శ్రీ పట్టాభి రామారావు

కర్నూలు, డిసెంబరు 24 : విద్యాశాఖామంత్రి ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు 23 వ తేది సాయంకాలం విజయవాడకు బయలుదేరి 26 న అక్కడ జరుగనున్న ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు సమావేశంలో పాల్గొంటారు, 27 న తిరిగి కర్నూలుకు చేరుతారు.

అనందాశ్రమం: గవర్నరు ప్రశంస

హైదరాబాదు, డిసెంబరు 19 : ఆనందాశ్రమం నాడు చేస్తున్న సంఘసేవను ప్రశంసిస్తూ గవర్నరు శ్రీ త్రివేదిగారు ఆశ్రమ పరిపాలక కర్త శ్రీ వి. పిరబ్రహ్మం గారికి జాబు వ్రాశారు. కమ్యూనిటీ ప్రాజెక్టు ఉద్యోగులతో పూర్తిగా సహకరించాలని కూడా కోరారు.

[illegible] [illegible] [illegible] 13,000 [illegible] [illegible] [illegible]

ప్లానింగ్ కమిషనర్ నియామకం

ఆంధ్ర ప్రభుత్వాలోచన

కర్నూలు, డిసెంబరు 24 : ఆంధ్ర ప్రభుత్వంలోని వివిధశాఖల కార్యదర్శులు సభ్యులుగా, ఛీఫ్ సెక్రటరీ అధ్యక్షుడుగా సెక్రటరియేట్ ఉద్యోగుల స్థాయిలో ప్లానింగ్ బోర్డును ఏర్పాటుచేసేవిషయం ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలో ఉన్నది.

ఈ సూచనతోపాటు పంచవర్ష ప్రణాళిక గడువులో ఇంకా మిగిలి ఉన్న నిగతా వ్యవధిలో ఆయా కార్యక్రమాలను చక్కగా అమలు జరపడానికి వినియోగపడే ఇతర సూచనలనుగురించి నిన్న ఛీఫ్ సెక్రటరీ పుల్లారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రభుత్వశాఖల కార్యదర్శుల సమావేశంలో పరిశీలించారు.

ఇప్పుడు ఆలోచనలోవున్న ఈ ప్లానింగ్ బోర్డువారు తమ సిఫార్సులను మంత్రివర్గ ఉపసంఘం వారికి పంపిస్తారు. ఆ ఉపసంఘంవారి సూచనలను మంత్రివర్గం పరిశీలిస్తుంది.

ప్లానింగ్ కమిషనర్ అనే ప్రత్యేకోద్యోగిని నియమిస్తారు. వివిధశాఖల ప్లానింగ్ కార్యక్రమాలను ఆయన సమన్వయంచేస్తారు.

జిల్లాలలో కూడా పంచవర్షాభ్యుదయ ప్రణాళిక బాగా అమలు జరగడానికివీలుగా జిల్లాప్లానింగ్ బోర్డులను నియమించేవిషయంకూడా ఆలోచనలో ఉన్నది.

ఈ సూచనలన్నీ తాత్కాలికమైనవనీ, మంత్రివర్గం వీటిని ఆమోదించవలసి ఉంటుందనీ ఆంధ్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఓ. పుల్లారెడ్డిగారు నేడు పత్రికావిలేఖరులతో అన్నారు.

పుల్లారెడ్డిగారు ఈ సందర్భంలో నేడు గవర్నరు శ్రీ త్రివేదిగారిని కలుసుకొని ఈ ప్రతిపాదనలనుగురించి ఆయనతో చర్చించారు. (పి. టి. ఐ.)

తణుకులో ప్రసూతిశాఖ ప్రారంభోత్సవం

తణుకు, డిశంబరు 18: డాక్టరు తణుకు భాస్కరరావు గారి అప్పత్రిలో ప్రసూతిశాఖను శ్రీ చిట్టూరి ఇందయ్య (ఎం. ఎల్. ఎ.) గారు ప్రారంభించి డాక్టరు భాస్కరరావుగారి వైద్యసేవను కొనియాడారు. ఈ సభకు డాక్టరు గాదేపల్లి సూర్యనారాయణగారు అధ్యక్షతవహించారు. పలువురు పెద్దలు డాక్టరుగారి కృషిని కొనియాడారు. తణుకు వైద్యసంఘమునకు డా॥తణుకు భాస్కరరావుగారు అధ్యక్షులుగాను, డాక్టరు చేతలి సత్యనారాయణగారు ఉపాధ్యక్షులుగాను, డాక్టరు కృష్ణమాచార్యులుగారు కార్యదర్శిగాను, డా॥ రాజాగారు సహాయ కార్యదర్శిగను ఎన్నుకొబడిరి. అనంతరం అతిథులకు డాక్టరు భాస్కరరావుగారిచే తేనీటి విందొసంగబడినది.

చీరాల వర్తకుని ఔదార్యం

చీరాల, డిసెంబరు 19 : ఈ పట్టణంలోని పోలీసు స్టేషన్ ప్రక్కన ఉన్న వీరరాఘవస్వామి జీర్ణదేవాలయాన్ని తిరిగి నిర్మించు దానికి సంప్రోక్షణ జరపడానికి అయ్యే మొత్తంతా ఇస్తానని స్థానిక వర్తక ప్రముఖులు శ్రీ. రంగనాయకులుగారు వాగ్దానం చేశారు. ఆలయానికి శంకుస్థాపనోత్సవం నిన్న శ్రేష్ఠిగారే జరిపారు. ఆలయ నిర్మాణానికి, విగ్రహప్రతిష్ఠ సంప్రోక్షణ కార్యక్రమాలకు మొత్తం 10,000 రూపాయలు కావాలని అంచనా వేయబడింది. ఆ ఖర్చంతా తానే భరిస్తానని రంగనాయకులు శ్రేష్ఠిగారు వాగ్దానం చేశారు. దేవాలయ నిర్మాణానికి శ్రీయుతులు చీరాల వెంకటరావు, గట్టు లక్ష్మయ్య, శ్రీ. రంగనాయకులు శ్రేష్ఠి ప్రభృతులతో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. దేవాలయ నిర్మాణం పనులు చురుగ్గా జరుగుతున్నవి. (స్వ. వి.)

పట్టణ ప్లానింగు ఉద్యోగుల సమావేశం

విజయవాడ, డిసెం 21: రాష్ట్రంలో స్థానిక సంస్థలకు చెందిన పట్టణ ప్లానింగు వుద్యోగుల సమావేశం వకటి యిక్కడ శ్రీ జి. బాలకృష్ణారావుగారి అధ్యక్షతను జరిగింది. శ్రీయుత్ శివరామయ్య (మచిలీపట్నం) గారికి రాష్ట్రసంఘం యేర్పరిచేందుకు తగు చర్యలు తీసుకునేందుకు అధికారమిచ్చారు.

ఇంద్రజిత్ సింగ్

మదరాసు, డిసెంబరు 24: పన్నుల విచారణకమిటీ కార్యదర్శి శ్రీ. ఇంద్రజిత్ సింగుగారు బొంబాయినుండి నిన్న రాత్రి మదరాసు వచ్చారు. వారు యీ రాత్రి తిరువనంతపురం ఎక్స్‌ప్రెస్‌లో తిరువనంతపురం వెళ్తారు. కమిటీవారు అక్కడ డిసెంబరు 26 నుండి మూడురోజులు విచారణ జరిపి తిరుగా తిరిగి వెళ్తారు.

విచారణకమిటీ అధ్యక్షుడు డా॥ జాన్ మథాయిగారు యిదివరకే తిరువనంతపురంలో వున్నారు.

ఉద్యోగ వార్తలు

కర్నూలు, డిసెంబరు 24 : ఎం. ఆర్. పొన్నా [illegible] తిరువనంతపురం [illegible] [illegible] సబ్ కలెక్టర్‌గా నియమించారు.

శాశ్వత రాజధాని నిర్ణయానికి అధిక ప్రాధాన్యం

బడ్జెట్‌లో కర్నూలు భవన నిర్మాణవ్యయాన్ని తమపార్టీ ప్రతిఘటిస్తుందని లచ్చన్నగారి ప్రకటన

కర్నూలు, డిసెంబరు 24: శాశ్వత ఆంధ్ర రాజధాని ఎక్కడ నెలకొల్పవలసిందీ వెంటనే నిర్ణయించే విషయంలో తమ పార్టీ చాలా పట్టుదలగా వున్నదని ఆంధ్రశాసనసభా కృషికార్ లోక్ పార్టీ నాయకుడు, వ్యవసాయశాఖమంత్రి అయిన గౌతు లచ్చన్నగారు నేడిక్కడ అన్నారు.

ఢిల్లీలో ఇటీవల జరిగిన అఖిల భారత కృషికార్ లోక్ పార్టీ సమావేశం దృష్ట్యా ఆంధ్ర రాజధానీసమస్య పట్ల తమ పార్టీవైఖరి వివరించుచూ పత్రికావిలేఖరులసమావేశంలోమంత్రి లచ్చన్నగారు పై విధంగాఅన్నారు.

ఆంధ్రరాజధాని వీలైనంత త్వరలో కర్నూలునుంచి విజయవాడ-గుంటూరు ప్రాంతానికి మార్చడానికి కృషి చేయవలసిందిగా ఆంధ్ర అసెంబ్లీలో తనపార్టీ శాసనసభ్యులకు విజ్ఞప్తిచేస్తూ అఖిల భారత కృషి కార్ లోక్ పార్టీ ఢిల్లీ సమావేశంలో తీర్మానం చేసింది. కర్నూలులో శాసనసభామందిరం ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ఉద్దేశించబడే ఖర్చులను బలపరచవద్దని కూడా అఖిలభారత కృషి కార్ లోక్ పార్టీ తనశాసనసభ్యులను కోరింది.

శాశ్వతరాజధానిసమస్య పరిష్కారమైతే తప్ప ఈ నెలాఖరు వారంలో జరుగనున్న అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టబడనున్న చివర అర్ధసంవత్సరపు బడ్జెట్‌లో భవనాల నిర్మాణానికి 25లక్షల రూపాయలువెచ్చించడానికి అనుమతిగోరే అంశాన్ని తమ పార్టీ ప్రతిఘటించవలసి వుంటుందని లచ్చన్న గారన్నారు.

కర్నూలులో భవన నిర్మాణఖర్చు ఆమోదానికి మంత్రివర్గ సమావేశంలో "మీ అభ్యంతరం తెలియజేశారా"అని ప్రశ్నించగా మంత్రి లచ్చన్నగారు ఇలా అన్నారు:

"కిందటి శాసనసభా సమావేశంలో రాజధాని గురించి మా పార్టీ సరైన వైఖరిని అవలంబించలేకపోయినందున తగు సమయంలో ఉపయోగించడానికి వీలుగా మంత్రివర్గ సభ్యత్వానికి నా రాజీనామాను పార్టీ నాయకుడు ఎన్. జి. రంగాగారికి వివంబరులోనే అందచేశాను. అందువల్ల కర్నూలులో భవనాల నిర్మాణాన్ని ఆమోదిస్తూ మంత్రివర్గం చేసిన నిర్ణయానికి నా అభ్యంతరం తెలియజేయదల్చుకోలేదు.

"రాజధాని గురించి అఖిల భారత కృషి కార్ లోక్ పార్టీ చేసిన తీర్మానాన్ని ముఖ్య మంత్రి ప్రకాశం పంతులు, ఉప ముఖ్య మంత్రి నీలం సంజీవరెడ్డిగారలకు అందచేశాను. ఇక ఏమి చేయవలసిందీ నిర్ణయించవలసింది వారే. నాకు సంబంధించినంత వరకు కృషికార్ లోక్ పార్టీ ప్రతినిధిగా నేను మంత్రివర్గంలో ఉంటున్నాను. కనుక పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండడం నా విధి.

"ఆంధ్ర కృషికార్ లోక్ పార్టీ కార్యవర్గమూ, శాసనసభాపార్టీ యీ నెల 28 న కర్నూలులో సమావేశం కానున్నవి. కర్నూలులో భవనాల నిర్మాణ ఖర్చుమీద జరుగనున్న ఓటింగుపట్ల మా పార్టీ అవలంబించవలసిన వైఖరి ఆ సమావేశంలో నిర్ణయించబడగలదు. అఖిల భారతకృషి కార్ లోక్ పార్టీ నాయకుడు ఎన్. జి. రంగాగారు ఆ సమావేశానికి హాజరవుతారు.

అమెరికాతో పాక్ సైనిక ఒప్పందం

సమితివర్గాల భావన

న్యూయార్క్, డిసెంబర్ 23 : ఆరు సం॥ల నుంచీ భద్రతామండలి కాశ్మీర్ వ్యవహారంలో అనుసరిస్తున్న విధానాన్ని నిష్పక్షపాతంగా చూస్తున్న సమితివర్గాలంతా, పాక్-అమెరికన్ సైనిక ఒప్పందంవిషయమై ప్రధాని నెహ్రూ వెల్లడించిన భయాలు సహేతుకమయినవేనని అంగీకరిస్తున్నారు. ప్రపంచంలోని అతి బలిష్ఠ దేశాల్లో ఒకటి పాకిస్తాన్‌కు సైనికసహాయంచేస్తే ఇండియా-పాకిస్తాన్ వ్యవహారాలస్వరూపం పూర్తిగా మారిపోగలదని వారు అంగీకరిస్తున్నట్లు పి. టి. ఐ. విలేఖరి తెలియజేస్తున్నాడు.

ప్రస్తుతం కాశ్మీరులో ఆజాద్ కాశ్మీర్ సేనలన్న పేరుతో ఉన్న బలాలు పాకిస్తాన్ సేనలేనని ఇండియా స్పష్టపరుస్తున్నది. ఈ పరిస్థితుల్లో అమెరికా పాకిస్తానుకు సైనిక సహాయం చేస్తే, 1951 డిసెంబర్‌లో సోవియట్ ప్రతినిధి మాలిక్ ఆరోపించినట్లుగా, ఆజాద్ కాశ్మీర్ సేనలంటే నిజానికి పాక్-అమెరికన్ బలాలేనన్న వాదం బలపడుతుందని సమితివర్గాలు భావిస్తున్నారు.

అదీకాక, కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి తీర్మానాలను ప్రతిపాదించిన అమెరికా అనివార్యంలో ఒక పక్షంలో సైనిక సంబంధాలు పెట్టుకుంటే, భద్రతామండలి కృషి ఎంతవరకు నెగ్గుతుంది అన్న అనుమానంకూడా కలుగుతున్నది. అసలు సమితి తీర్మానాలు ఏవీ కూడా ఇండియా చేసిన అసలు ఫిర్యాదును-పాకిస్తాన్ కాశ్మీరులో దురాక్రమణదారు అన్నదానిని - ఉపేక్షిస్తున్నవని భారత ప్రతినిధి గత డిసెంబరులో అతి స్పష్టంగా చెప్పి ఉన్నారు.

కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారానికి పాక్ ప్రధాని అధిక్షేపణ

కరాచీ, డిసెంబరు 23 : అమెరికా పాకిస్తాన్లు చేసుకో దలుస్తున్నట్లు చెప్పబడుతున్న సైనిక వప్పందానికి కాంగ్రెసువారు ప్రతికూలంగా ప్రచారం చేస్తున్నందుకు ఆక్షేపణ తెలిపేలేఖను న్యూఢిల్లీలోని పాక్ హైకమీషనరు రాజా గజన్‌ఫర్ అలీ ఖాను డిసెంబరు 19-న భారత విదేశాంగ కార్యాలయానికి అందజేశాడని ఈనెల అధికార రీత్యా యిక్కడ తెలిసింది.

నేపాల్ ఆందోళన

కలకత్తా, డిసెంబరు 23 :అమెరికా పాకిస్తాను చేసుకోదలుస్తున్న సైనిక వప్పందం ఆసియా దేశాలన్నిటికి విషమ పరిస్థితి తెచ్చిపెట్టుతుందనీ, యీ కారణంచేత కొంగనీయమైన ఈ పరిణామమును నేపాలు ఆదుర్దాతో కనిపెట్టి వున్నదనీ నేపాలు హోంశాఖ మంత్రి జనరల్ మహాబీర్ షంషేర్ ఈ వేళ యిక్కడ ప్రకటించారు.

కాశ్మీరు ప్రాతికూల్యం

జమ్మూ, డిసెంబరు 23 :అమెరికా పాకిస్తాన్ సైనికవప్పందానికి కాశ్మీరు యావత్తూ ప్రతికూలంగా వున్నదని యు. పి. ఐ. ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ప్రజలు భయభ్రాంతులు కాకపోయినా సంస్థానమును పాకిస్తానుకు కట్టబెట్టే విశక్తియుల యెత్తులను ప్రతిఘటించ ప్రజలు కృతనిశ్చయులయి వున్నారు. జమ్మూ- కాశ్మీరు నేషనల్ కాన్ఫరెన్సు యీ వప్పందానికి ప్రతికూలంగానున్నది. ఇట్టివప్పందంవల్ల అమెరికా ఆసియాలో ఆధిపత్యం సంపాదించే అవకాశం కలుగుతున్నదనీ, పాకిస్తానుకు ఆయుధసంపత్తి కల్పించి కాశ్మీరును పరతంత్రం చేయడమే యీ వప్పందం ఉద్దేశ్యమని కాశ్మీరు నేషనల్ కాన్ఫరెన్సువారు అంటున్నారు.

ఈ సందర్భ కాన్ఫరెన్సు లోయలోను, జమ్మూలోను, లడక్‌లోను అనేక సమావేశాలుజరిపి ఈ సంధికిఅసమ్మతి తెలుపుతూ అనేక తీర్మానాలుచేయుంచింది.

పంచాయతీల స్థాపన ఉత్తర్వు రద్దు

కర్నూలు, డిసెంబరు 24 : [illegible] [illegible] జిల్లాలోని [illegible] [illegible] [illegible] [illegible] గ్రామాలలో ప్రభుత్వంచాయతీలు ఏర్పాటుకు చేయబడిన ఈ ఉత్తర్వులను రద్దుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు లిచ్చింది.

ఫజల్ ఆలీ కమిషను

మంత్రి లచ్చన్నగారి హర్షం

హైదరాబాదు, డిసెంబరు 23. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకై త్రైసభ్య కమీషన్ నియామకంపట్ల ఆంధ్ర వ్యవసాయ మంత్రి గౌతు లచ్చన్నగారు తమ హర్షాన్ని వెలిబుచ్చారు. భాషారాష్ట్ర సూత్ర ప్రాతిపదికగా పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం కొనసాగుతుందని న్యూఢిల్లీలో పేర్కొనివుంటే బాగుండేదనీ, అలా జరిగి ఉంటే ప్రజాభిప్రాయం వ్యక్తమవటానికి ఆస్కారముండేదన్నారు. విశాలాంధ్రకై కమీషన్‌తన నివేదికను సమర్పించేవరకూ ఓపిక పట్టటం మంచిదన్నారు.

ఏ ప్రాంతంలో నివసిస్తున్నా, ఆంధ్రులంతా సమైక్యంగా వ్యవహరించి విశాలాంధ్రను సాధించటమే కాకుండా, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తమిళనాడు, మైసూరు పరిహద్దులలో నివసించే తెలుగు మాట్లాడేవారికి తగు న్యాయం చేకూరేలాగ ప్రయత్నించాలన్నారు.

హైదరాబాదులో పారిశ్రామిక గృహ నిర్మాణం

హైదరాబాదు, డిసెంబరు 23: 1952-53 లో సంస్థానంలో పారిశ్రామిక గృహనిర్మాణానికి గాను కేంద్ర ప్రభుత్వం మొత్తం మున్నయి ఏడు లక్షల కేటాయించిందనీ, సగం సబ్సిడీగానూ, మిగతా సగం అప్పుగానూ ఇవ్వటం జరిగిందనీ హైదరాబాదు [illegible] [illegible] స్థానిక స్వపరిపాలనశాఖ మంత్రి జి. అన్నారావు గారు ఇవాళ శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ తెలియజేశారు.

ఇంతవరకు మొత్తం వదిలక్షలు ఖర్చు అయిందన్నారు.

నాగపూరు విమాన ప్రమాద కారణాలు

ఇంజన్ రెండుసార్లు చెడిపోవడమేనని పైలట్ సాక్ష్యం

నాగపూరు, డిసెంబరు 23 :—

"నా విమానంలోని ఎడమ ఇంజను రెండుసార్లు చెడిపోయింది. అందువల్ల విమానం ఎత్తుకు ఎగరలేక క్రిందికి దిగనారంభించింది. నేను విమానాన్ని దించ నిశ్చయించాను" అని నాగపూరు విమాన ప్రమాదంలో దైవవశమున బ్రతికిన విమాన చోదకుడు కెప్టెన్ కొర్డనర్ ఈ వేళ విచారణసంఘంవారికి తెలిపాడు.

కెప్టెన్ కొర్డనరు సాక్ష్యంపుచ్చుకోడానికి విచారణ సంఘంవారు అతడు చికిత్సపొందుతున్న మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో సమావేశమైనారు. ఈ విమాన ప్రమాదంలో ఈతడుతప్ప తక్కినవారందరు 10 మంది ప్రయాణికులు, 3 గురు విమానచోదకులు మరణించారని పాఠకులకు తెలిసేవున్నది.

తనసాక్ష్యంలో కెప్టెన్ కొర్డనరు యిలా చెప్పాడు: బయలుదేరకముందు నేను విమానమును పరీక్షించాను. అయినప్పటికీ భూమినుండి 10, 15 అడుగుల ఎత్తుకు వెళ్లగానే అకస్మాత్తుగా ఎడమ ఇంజను చెడిపోయింది. యింజనులో పనును నేను సవరించాను. విమానం 100, 150 అడుగుల ఎత్తుకు వెళ్లినతరువాత విమానాశ్రయానికి తిరిగి రావ ప్రయత్నించాను.ఎడమఇంజనుమళ్ళీ చెడిపోయింది. విమానం అంతరిక్షంలో ఎగరలేక క్రిందికి రానారంభించింది. ఆ సమయమున విమానమునొక్క కుడిపక్కనుండి యేదో బద్దలైనశబ్దం వినిపించింది, విమానం భూమిమీదకి వచ్చేటప్పుడు దీపసిద్ధం చేశాను. అప్పుడు విమానం పృష్ఠాగ్రం ఎంతఎత్తున వుంటుందో అంతఎత్తునవున్నది, తరువాత, ఒక శబ్దం వినిపించింది, తరువాత ఏమిజరిగిందో నాకు తెలియదు. ఇంజను చెడిపోయినప్పటినుంచి విమానాశ్రయానికి తిరిగిరావాలని తాను ప్రయత్నించుతూ వున్నట్లు ఆయన చెప్పారు.

ఈ విషమ ఘడియలో తాను సహ-పైలట్‌తో ఏమీ చెప్పలేదని, కంట్రోలు టవరుకు సందేశం పంపలేదని, తాను గాని, సహ-విమాన చోదకుడుగాని అపత్ సమయములో తెరిచేమార్గాన్ని తెరవలేదనీ అతడు చెప్పాడు.

ఆసుపత్రికి వెళ్ళి పైలట్ సాక్ష్యం పుచ్చుకునే ముందు విచారణ సంఘం వారు 11 మంది సాక్ష్యం పుచ్చుకున్నారు. సాక్ష్యమిచ్చిన వారిలో రసంబరు భారత విమాన మార్గ ప్రధాన శిక్షకుడు కెప్టెన్ హాలోగ్రోల్, విమాన రహదారుల చీఫ్ ఇన్స్పెక్టరు శ్రీ గంగరాజుగార్లు ముఖ్యులు.

10, 15 అడుగుల ఎత్తున ఒక ఇంజను చెడిపోయినట్లయితే, దానిలో వున్న బరువు 25,000 పౌండ్లకు మించి వున్నట్లయితే సురక్షితంగా అది నేలకు వచ్చే అవకాశం లేదని కెప్టెన్ హాలోగ్రోల్ తెలిపాడు. పైలటు విమానమును 600 అడుగుల ఎత్తుకు తీసుకుని వెళ్లగలిగినప్పుడే ఒక యింజను చెడిపోయిన సమయాల్లో అతడు విమానాన్ని సురక్షితంగా వెనకకు తీసుకుని రాగలుగుతాడనీ ఆయన అన్నాడు.

తాత్కాలిక అసిస్టెంట్ ఇంజనీర్ల నియామకం

కర్నూలు, డిసెంబరు 24 : ప్రభుత్వఆమోదానికి లోబడి ఈ దిగువ పేర్కొనబడిన జూనియర్ ఇంజనీర్లూ, సూపర్‌వైజర్లూ తాత్కాలికంగా అసిస్టెంట్ ఇంజనీర్లుగా నియమించబడారు. వారు నియమించబడిన సర్కిల్సువారి పేర్లప్రక్కన పేర్కొనబడినవి.

శ్రీయుతులు పి. కృష్ణస్వామి అయ్యంగార్, ఎల్. గోపాల్ కృష్ణమూర్తిగారలు - ధవళేశ్వరంసర్కిల్, శ్రీయుతులు ఎస్. వాసుదేవరావు, కె. కామేశ్వరరావ్, కె. సి. ఎజెకెల్, ఎస్. సత్యనారాయణ, ఎస్. కుటుంబరాయ శర్మ, కె. పురుషోత్తంగారలు - అనంతపురం సర్కిల్. శ్రీయుతులు ఎస్. వి. కృష్ణయ్య, సి. హెచ్. సత్య నారాయణమూర్తి గారలు విజయవాడ సర్కిల్.

ఓ. వి. రామానుజులుగారు తాత్కాలికంగా విజయవాడ ప్రజారోగ్యశాఖ డివిజన్‌లో అసిస్టెంట్ ఇంజనీరుగా నియమించబడ్డారు. శ్రీయుతులు వై. పేరరాజు, పి. వెంకన్నగారలు విద్యుచ్ఛక్తి శాఖలో తాత్కాలికంగా అసిస్టెంట్ ఇంజనీర్లుగానియమితులైనారు.

ఉద్యోగ వార్తలు

మ. నె. జిల్లా ఆన్నివాసక పుద్యోగి శ్రీ వి. కె. కృష్ణమాచార్యులుగారికి ఈ నెల 21 నుండి 15 రోజులు సెలవు ఇవ్వబడినది. వారిస్థానె జిల్లా పోలీసు సూపరింటెండెంటు పనిచేస్తారు.

శ్రీ కె. కుమారస్వామి నాయుడు (ఏలూరు మద్య నిషేధ వుద్యోగి)గారు కడపజిల్లా మద్యనిషేధ వుద్యోగిగా తాత్కాలికంగానియమింపబడినారు.

మాచ్యూఖరం జిల్లాబోర్డు సస్పెన్డ్

కర్నూలు, డిసెంబరు 24 : కర్నూలు జిల్లాలోని మార్కాపురం మున్సిఫ్ కోర్టులో కొక జిల్లా మున్సిఫ్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తరువు లిచ్చింది.

భారత తంతి & తపాల శాఖ

ప్రకటన

భారత తంతి & తపాలశాఖ, ఆంధ్రా సర్కిల్ లోని కొన్ని సబార్డినేట్ ఉద్యోగములకు రిక్రూట్ మెంటు వివరములు:—

ఆంధ్ర సర్కిల్, ఇండియన్ తంతి & తపాలా శాఖలో దిగువ నిర్ణయింపబడు ఖాళీలకు రు. 60-4-120 EB-5-170 స్కేలులోగుమాస్తాలు, సార్టర్లు, టెలిఫోన్ ఆపరేటర్లు, టెలిగ్రాఫిస్టులు, కేడరులో నియమింపబడుటకు తగిన అర్హతలు గలవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

2. విద్యార్హత, అధమపక్షం సెకెండరీ స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ లేక దానిక సమానమైన పరీక్షలో, ఇంగ్లీషు, తెలుగు,(అరిథ్ మెటిక్)మూలోకం, (లేక సోషల్ స్టడీస్) మరియు హిందీ (లేక లోకల్ రీజనల్) భాష పాఠ్యభాగముగాగలిగి ప్యాసైయుండవలెను.

3. టెలిగ్రాఫిస్టులుగా నియమింపబడు అభ్యర్థులు 17 సం॥ల వయసుకు లోబడియుండరాదు. ఇతర కేడరు ఉద్యోగములకు 18 సం॥ల వయసుకు లోబడకుండాను, దరఖాస్తు పంపుటకు నిర్ణయింపబడిన ఆఖరు తేదీ నాటికి 28 సం॥లు మించకుండా నుండవలెను. షెడ్యూల్డు కులములవారికిన్ని, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకున్ను వయోపరిమితి 28 సం॥లు. తీసివేయబడి వట్టియు తగ్గించబడిన సెంట్రల్ గవర్నమెంటు అభ్యర్థులకున్నూ సడలింపబడిన వయోపరిమితి 31-12-53 వరకు అమలులో నుండెను గవర్నమెంటుకు అవసరమని తోచిన అప్పుడుగూడా యీ సడలింపు పొడిగింపబడును

4. ఇందుకుగాను ప్రత్యేకముగా నియమింపబడిన డిపార్టుమెంటల్ ఆఫీసర్ల బోర్డుచే అభ్యర్థుల సెలెక్షన్ చేయబడును, ఈ సెలెక్షనులో అభ్యర్థుల పైన తెలిపిన సబ్జెక్టులలో తీసిన మార్కులు ముఖ్యముగా గమనింపబడును. హెచ్చు విద్యాయోగ్యతలుగల అభ్యర్థులకున్ను, తంతి & తపాలా శాఖ పనులలో అనుభవమున్న అభ్యర్థులకున్ను, హెచ్చు మార్కులు యివ్వబడును.

5. సెలెక్టుకాబడిన అభ్యర్థులకు ఉద్యోగములు, వారి వైద్యపరీక్షలో నెగ్గుట, తగిన యోగ్యతలు సత్ప్రవర్తనల కలిగియుండుట పై ఆధారపడియుండును. ఇందుకు తగిన నిరూపణలు గమనింపబడును.

6. ఏ యూనిటులో ఉద్యోగముకావలెనని అభ్యర్థికోరునో, ఆయా యూనిటు డివిజనల ఆఫీసర్లద్వారా దరఖాస్తులు పొందవచ్చును. మరియు కాకినాడ, కర్నూలు గవర్నమెంటు టెలిగ్రాఫ్ ఆఫీసులలో టెలిగ్రాఫిస్టులుగాను, గుమాస్తాలుగాను ఉద్యోగముకోరువారు, కర్నూలు, డైరెక్టరు ఆఫ్ పోస్టుస్ & టెలిగ్రాఫ్స్ వారి ఆఫీసుద్వారా ఫారము 1 కి ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా ఒకరూపాయమాత్రము చెల్లించి, పొందవచ్చును. షెడ్యూల్డు తెగలకు, షెడ్యూల్డుకులములవారికి దరఖాస్తుఫారము వాల్లు అణాలు మాత్రమే. సదరు సొమ్మును వారి సమీప మందలి పోస్టాఫీసు నందు చెల్లించి పొందిన రశీదును ఆయా ఆఫీసర్లకు తమ దరఖాస్తుతో టి పంపవలెను. దరఖాస్తుఫారములు తీసికొనుటకు ఆఖరు తేది 1954 జనవరి 9. పూర్తి చేసిన దరఖాస్తుఫారములు ఆయా ఆఫీసర్లకు 1954 జనవరి 26 లోగా పంపవలెను. ఈ దరఖాస్తులను "ఉద్యోగమునకు దరఖాస్తు" అని కవరుపైవ్రాసి రిజస్టరు పోస్టులో పంపవలెను.

7. తమ యూనిట్ డివిజనల్ హెడ్ ద్వారా దరఖాస్తు పంపినచోగాని ఒక అభ్యర్థి దరఖాస్తు అంగీకరింపబడదు. మరొక యూనిట్ ద్వారా దరఖాస్తుచేసియుండిన, ఆ విషయము తమ దరఖాస్తులన్నింటిలోను తెలుపవలెను.

8. ఆఫీసర్లకు పంపు ఈ త్తరములు ఆఫీసర్లహోదాలతో పంపవలెనే గాని పేర్లు వ్రాసి పంపకూడదు.

యూనిట్ల వివరము, సదరు యూనిట్ల ఛార్జిలోయుండు ఆఫీసర్లు	ఖాళీలు, మునుమారు నెంబరు ఎస్.సి.	ఎస్.టి.	ఏ.ఐ.	ఇతర తెగలు
గుమాస్తాలు (పోస్టు ఆఫీసులు)				
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, కర్నూలు	5	2	-	30
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, నెల్లూరు.	5	2	-	31
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, గుంటూరు.	4	1	-	24
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, తూర్పు గోదావరి, రాజమండ్రి.	2	1	-	13
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, పశ్చిమ గోదావరి, ఏలూరు.	1	-	-	10
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, కృష్ణ, చిలకలపూడి.	3	1	-	17
సూపరింటెండెంటు ఆఫ్ పోస్టు ఆఫీసెస్, విశాఖపట్నం, మహారాణిపేట.	4	2	-	24
గుమాస్తాలు (టెలిగ్రాఫ్స్ ఆఫీసులు)				
గవర్నమెంటు టెలిగ్రాఫ్ ఆఫీసు విజయవాడ, సూపరింటెండెంటు-ఇన్-ఛార్జి, గవర్నమెంటు టెలిగ్రాఫ్ ఆఫీసు, విజయవాడ.	-	-	-	6
గవర్నమెంటు టెలిగ్రాఫ్ ఆఫీసు విశాఖపట్నం, సూపరింటెండెంటు-ఇన్-ఛార్జి, గవర్నమెంటు టెలిగ్రాఫ్ ఆఫీసు, విశాఖపట్నం.	-	-	-	2
గవర్నమెంటు టెలిగ్రాఫ్ ఆఫీసు కర్నూలు & కాకినాడ, డైరెక్టర్ ఆఫ్ పోస్టు & టెలిగ్రాఫ్స్ ఆంధ్రా సర్కిల్, కర్నూలు.	-	-	-	2
గుమాస్తాలు (ఇంజనీరింగు ఆఫీసులు)				
విశాఖపట్నం ఇంజనీరింగు డివిజన్, డివిజనల్ ఇంజనీరు టెలిగ్రాఫ్స్, వాల్తేరు.	2	1	-	13
కర్నూలు ఇంజనీరింగు సబ్ డివిజన్-సబ్ డివిజనల్ ఆఫీసర్ టెలిగ్రాఫ్స్, కర్నూలు.	1	-	-	7
సార్టర్సు				
సూపరింటెండెంటు ఆర్. యం. యస్. 'Y' డివిజన్. విజయవాడ.	8	3	-	55
టెలిఫోన్ ఆపరేటర్లు				
విశాఖపట్నం ఇంజనీరింగు డివిజన్-డివిజనల్ ఇంజనీరు టెలిగ్రాఫ్స్, వాల్తేరు.	4	2	-	39
కర్నూలు ఇంజనీరింగు సబ్ డివిజన్-సబ్ డివిజనల్ ఆఫీసరు, టెలిగ్రాఫ్స్, కర్నూలు.	-	-	-	2
టెలిగ్రాఫిస్టులు				
డైరెక్టరు ఆఫ్ పోస్ట్సు & టెలిగ్రాఫ్స్ ఆంధ్రా సర్కిల్, కర్నూలు.	4	2	11	17

డైరెక్టర్ ఆఫ్ పోస్ట్సు & టెలిగ్రాఫ్స్,
ఆంధ్రా సర్కిల్, కర్నూలు.

కళలను పోషించవలసిన బాధ్యత

లలితకళల సంఘసభలో ప్రముఖుల ఉద్ఘాటన

మదరాసు, డిశెంబరు 24. "జీవితంలోని రసవత్తరమైన సౌందర్యాన్ని అనుభవించి ఆనందించటానికి సంగీతము కళలు దోహదం చేయగలవనీ కళలను నశించకుండా పోషించవలసిన బాధ్యత రసజ్ఞులందరిపైనా కలదని" మదరాసు గవర్నరు శ్రీ ప్రకాశ గారు నిన్న సాయంత్రం గోఖలేహాలు ఇండియన్ ఫైన్ ఆర్ట్సు సంఘం యొక్క 21 వ దక్షిణ ఇండియా సంగీత సమావేశం ప్రారంభోత్సవం జరుపుతూ ఉద్ఘాటించారు. శ్రీ ఆర్. కృష్ణమూర్తిగారు (కల్కి) అధ్యక్షత వహించారు.

సంఘాధ్యక్షుడు జే. వెంకటనారాయణగారు గవర్నరు శ్రీ కృష్ణమూర్తిగారికి యితరులకు స్వాగతము పలుకుచూ త్యాగరాయ నగరులో యీ సంఘంవారు మధ్య తరగతిలో బీదలైయున్న పిల్లలకు గాత్ర వాద్య సంగీతములు భరతనాట్యం నేర్పుటకు సంగీత పాఠశాలను నిర్వహిస్తున్నారని యీ సంఘము 21 యేండ్ల పూర్వం కార్పొరేషనులో సుమస్థాగా నుంచిన ఆంధ్రుడు శ్రీ అనుముల గోపాలకృష్ణరావు స్థాపించి ఆయన కృషివల్ల యింత వృద్ధికి వచ్చియున్నదని అతని సేవను సంఘం మరువజాలదని చెప్పారు.

గవర్నరు శ్రీ ప్రకాశగారు సమావేశ ప్రారంభోత్సవం జరుపుతూ 20 యేండ్ల కాలం యీ సమావేశాలను ప్రతియేడు సంగీత ఉత్సవాలతో నిర్విఘ్నముగా జరిపినందుకు సంఘాన్ని మదరాసు ప్రజలను అభినందించవలసి యున్నదని చెప్పారు.

స్వరాజ్యం సిద్ధించిన తరువాత కూడా మనదేశస్థులు నిజంగా సర్వ విధములైన జీవితసౌఖ్యములు అనుభవించక పోయినట్లయితే స్వరాజ్యం లభించి ఎక్కువ ప్రయోజనం లేదని వారు అన్నారు.

ఇండియన్ ఫైన్ ఆర్ట్సు సంఘము శాస్త్రీయ కర్ణాటక సంగీతాన్ని పునరుజ్జీవింపచేసి దాని ప్రాశస్త్యాన్ని రక్షించే ధ్యేయముతో భరతనాట్య సంప్రదాయాన్ని కాపాడేందుకును కృషి చేయగల లక్ష్యమును చక్కగా సాధించుచున్నందుకు ప్రశంసించారు.

కళారాధకులు తమ విజ్ఞానాన్ని తమలోనే ఉంచుకొనే పద్ధతివదలి గాత్ర సంగీతజ్ఞానాన్ని వ్యాపింపచేయటానికి మీ సంఘము పాఠశాలను పెట్టి కృషి చేయడం మెచ్చుదగ్గదని గవర్నరు గారు చెప్పారు.

శ్రీ ఆర్. కృష్ణమూర్తిగారు మహాసభ అధ్యక్షులు అధ్యక్షోపన్యాసము చేయుచూ భారతదేశంలో పూర్వకాలంనుండి కర్ణాటక సంగీతానికి భరతనాట్యానికి అద్వితీయమైన గౌరవస్థానం ఉంటూ వచ్చిందనీ, కళారాధకులు ఆ కళలు క్షీణించకుండా రక్షించి యిప్పటికాలం వారికి భావితరాల వారికి శాశ్వతమైన సేవ చేసినారని చెప్పారు.

భారతీయ సంగీతం నిజమైన ప్రాశస్త్యం కర్ణాటక సంగీతంలోనే ఉన్నదని హిందూస్థానీ సంగీతంవారు సయితం ఒప్పుకొని యున్నారని దాక్షిణాత్యులా విషయమై గర్వపడవచ్చుననియు అన్నారు. భావితరాలవారికి కర్ణాటక సంగీతం ప్రాశస్త్యం క్షీణించకుండా చూడటానికి ప్రయత్నించాలనీ భారతదేశం వాద్యాలన్నీ సేకరించి ఒక కేంద్రస్థలంలో ప్రదర్శనామందిరం స్థాపించాలనే సూచనను తము కూడా ఆమోదిస్తున్నాననీ శ్రీ కృష్ణమూర్తిగారు చెప్పారు.

శ్రీ కె. యస్. రామస్వామిశాస్త్రిగారు సంగీతంయొక్క లక్ష్యము ఉపన్యసించారు.

సమావేశ కార్యక్రమం శ్రీ యం. యల్. వసంతకోకిలం ప్రార్థనగీతంతో ప్రారంభమైంది.

శ్రీ వి. వరదప్పశెట్టిగారు గౌరవ కార్యదర్శి ధన్యవాదాలర్పించారు.

కుమారీలు లక్ష్మీసుబ్బయ్యగార్ల నృత్య ప్రదర్శనంతో కార్యక్రమం ముగిసింది.

ఈ సంగీత కళా ఉత్సవం జనవరి 3 వ తేదీ వరకు జరుగుతుంది. ప్రతిరోజూ సంగీత కచ్చేరీలు నృత్య ప్రదర్శనాలు జరుగును.

ద్వారకా తిరుమల వ్యవహారాలు

ఆలయం మేనేజరు ప్రకటన

మద్రాసు, డిసెంబరు 25: ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం మేనేజరు ఒక ప్రకటనచేస్తూ దేవాదాయశాఖమంత్రి [illegible] ఒక రాయబారమును వారు [illegible] 16 వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రచురించబడినవని [illegible] జరుగుచున్నాయని [illegible] చేస్తున్నారు.

చర్చిల్ తో మాలిక్ చర్చ

20 నిమిషాలపాటు మంతనం

లండన్, డిశెంబరు 23: రష్యా రాయబారి జాకబ్ మాలిక్ ను బ్రిటిష్ ప్రధాని చర్చిల్ చెక్కర్స్ లో వున్న తన ఇంటికి ఆహ్వానించి నేడు విందు చేశారు.

ఈ విందుకు వెళ్లే ముందు జాకబ్ మాలిక్ బ్రిటిష్ విదేశాంగ కార్యాలయానికి వెళ్లి విదేశాంగ మంత్రి ఆంథొనీ ఈడెన్ తో 20 నిమిషాల సేపు మంతనాలుగూడా జరిపారు.

ఆ అనంతరం లండన్ కు 38 మైళ్ళ దూరంలో బకింగుహాంషైర్ లో వున్న చెక్కర్స్ లోని చర్చిల్ ఇంటికి మాలిక్ కారులో వెళ్ళారు.

ఈ విందు సందర్భంలో బ్రిటిష్ ప్రధాని, రష్యా రాయబారి కలిసి, ఐజన్ హోవర్ అణుశక్తి భాండార పథకాన్ని రష్యాప్రభుత్వం ఆమోదించడాన్ని గూర్చి చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ ఇద్దరు ఈసందర్భంలో జర్మన్ సమస్య విషయమై ఐరోపా ప్రాక్ పశ్చిమరాజ్యాల వైఖరులను గూర్చి ఎంతవరకు ఈవిషయంలో సమాధానం సాధ్యమోఅన్న విషయాన్ని గూర్చి గూడా చర్చించివుంటారని పశ్చిమదేశాల రాజకీయవేత్తలు భావిస్తున్నారు. బెర్ముడాలో సమావేశమైనప్పుడు అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులు గూడా ఇవేసమస్యలను గురించి చర్చించారు. కాబట్టి, చర్చిల్ ఈ అన్ని విషయాలనుగూర్చి మాలిక్ తో ఇప్పుడు చర్చించవచ్చునని అంతా భావిస్తున్నారు.

మద్రాసురాష్ట్ర హరిజన సంక్షేమ శాఖ

అసెంబ్లీలో రాజాజీ ప్రసంగం

మదరాసు, డిశెంబరు 24: జాతిమతభేదాలు అంతరిస్తే తప్ప అస్పృశ్యతా సమస్య పరిష్కారం కాజాలదని మదరాసు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు నిన్న అసెంబ్లీలో హరిజన సంక్షేమశాఖ డిమాండు చర్చలో పాల్గొంటూ చెప్పారు.

శ్రీ రాజాజీ తివిశముని ప్రసంగిస్తూ అంతర్జాతి వివాహాలు ప్రోత్సహించితే తప్ప కులభేదాలు సమసిపోజాలవని అన్నారు. బీదవారు ఒక హరిజనులలోనే గాక అన్ని కులాలలో కూడా వున్నారని, తమ కులంలో పెక్కుమంది బీదలే అయివున్నారని అందుచేత అంతర్జాతి వివాహాలు చేసుకొన్నవారికి ప్రభుత్వం ఉద్యోగాలివ్వాలనే సూచన అనుసరించడం కష్టమగునని అన్నారు.

మంత్రి శ్రీ పళనిస్వామిగౌండర్ చర్చకు ప్రత్యుత్తరమొసగుచూ ప్రసంగించిన మీదట హరిజన సంక్షేమ డిమాండు క్రింద రూ. 3939200 లను గ్రాంటు చేయుటకు సభవారు ఆమోదించారు.

అసెంబ్లీసభ యీ దినం ఉదయం సమావేశమైనపుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు అక్టోబరు 1వ తేది నుండి ఆంధ్రులు విడిపోయిన కారణముగా అదివరకు 1952 జూలై 31వ తేదిని అసెంబ్లీ సభ ఎన్నుకొన్న నిబంధనల కమిటీ బదులు కొత్త కమిటీని సభవారు యీ దినంఎన్నుకున్నారు.

ఆంధ్రరాష్ట్ర స్థానిక పరిపాలనా శాఖామాత్యుడు శ్రీ పి. తిమ్మారెడ్డిగారు యీవాళ ఉదయం మదరాసు అసెంబ్లీకి వచ్చి గౌరవ ప్రేక్షక స్థానంలో కొద్దిసేపు ఉండినారు.

ప్రశ్నోత్తరాలు ముగిసినమీదట విద్యాశాఖ డిమాండు చర్చ జరిగింది.

కృష్ణానదిపై రోడ్ రెగ్యులేటర్ బ్రిడ్జి

మద్రాసు, డిసెంబరు 24: కృష్ణా రోడ్ రెగ్యులేటర్ [illegible] పనులు ఎల్లా ఉండాలనేది [illegible] ఆంధ్ర ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

కలకత్తా మెయిలు ఆలస్యం

మదరాసు, డిశెం 24: మదరాసు సెంట్రలుకు యీ ఉదయం రావలసిన కలకత్తా మెయిలు [illegible] 115 నిముషాలు ఆలస్యంగా [illegible] ఆలస్యమైంది.

శ్రీ కామ్మారెడ్డి సూర్యనారాయణగారు

స్టేట్సుకౌన్సిలు సభ్యత్వం పొడిగింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 23: ఇదివరకు ఆంధ్రమద్రాసు సభ్యుల కాలపరిమితి నిర్ణయించడానికి గాను కౌన్సిల్ ఆఫ్ స్టేట్సు చైయిర్మను ఈ వేళ వేసిన లాటరీఫలితంగా మద్రాసు కమ్యూనిస్టు సభ్యుడయిన శ్రీ బి. వి. కక్కిలయా సభ్యత్వ కాలపరిమితి నాలుగు సంవత్సరాలనుండి రెండుసంవత్సరాలకు తగ్గింది. 1954 ఏప్రిల్ 2 వరకు ఆయన సభ్యుడుగా వుంటారు.

ఆంధ్ర ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ కామ్మారెడ్డి సూర్యనారాయణగారి సభ్యత్వము 4 ఏళ్లనుంచి 6 ఏళ్లకు పెరిగింది. 1958 సం॥ ఏప్రిల్ 2 వరకు శ్రీ సూర్యనారాయణగారు సభ్యులుగా వుంటారు.

ఆంధ్రరాష్ట్రచట్టము ననుసరించి ఈ లాట్లు వేయడమైనది.

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక

శ్రీకాకుళంజిల్లా కాంగ్రెసు సభ్యుల ప్రకటన

నరసన్నపేట, డిశెంబరు 24: శ్రీకాకుళంజిల్లా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సభ్యులు శ్రీ టి. ఎస్. గుప్త, పోలాకి సూర్యనారాయణ, ఒబరౌతు జగన్నాథంగారలు ఈ క్రింది ప్రకటన చేసున్నారు:

"ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎవరో ఒకరిని ఎన్నుకోవలసిందిగా ప్రస్తుత ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గాన్ని కోరడంద్వారా నీలం సంజీవరెడ్డిగారు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికను కేవల మొకలాంఛనంగా తయారు చేస్తున్నారని మా అభిప్రాయం. ఈ ధోరణిలో ఆయన చేసిన ప్రకటనను మేము నిరసిస్తున్నాము. ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షపదవిని తిరిగి ఏపాత నాయకునికో కట్టబెట్టేందుకే ఇటువంటి ప్రయత్నం జరుగుతున్నదని మా అభిప్రాయం. కిందటి ఎన్నికలలో ప్రజాసహకారం సముపార్జించలేకపోవడంద్వారా కాంగ్రెసుకు తీవ్ర పరాజయం తెచ్చిపెట్టినవారిపేరే ఈ సందర్భంలో అధ్యక్ష పదవికి వినబడుతున్నది. ఉత్సాహవంతులైన యువకులకు ఈసారి అవకాశం ఇవ్వాలి. ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్ష పదవికి తగినవారు యువకులలో అనేకమందున్నారు. ఎవరికో ఒకరికి అధ్యక్షపదవి కట్టబెట్టరాదనీ, అధ్యక్షుని ఎన్నికను సభ్యుల ఇష్టాయిష్టాలకు వదలివేయాలన్న మా అభిప్రాయాన్ని ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులలో ఎక్కువమంది సమర్థిస్తున్నారని మా నమ్మకం."

తూర్పు గోదావరిజిల్లా హోమియోవైద్యుల సంఘము

రాజమండ్రి, డిసెంబరు 21:— తూర్పుగోదావరిజిల్లా హోమియో వైద్యులసంఘ సాధారణ సమావేశము 20-12-1953 తేదీని రాజమండ్రిలో జరిగెను. సంఘాధ్యక్షులగు డాక్టరు పిలకా దీక్షితులు గారు అధ్యక్షత వహించారు.

సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టరు ఎం. రామకృష్ణరావుగారు సంఘ కార్యక్రమమును వివరించుచు రాబోవు హోమియోపతి రాష్ట్రమహాసభ గురించియు, హోమియోపతి గుర్తింపుకై ప్రభుత్వమువద్దకు రాయబారము నడుపుటనుగురించియు సంఘపత్రికా ప్రచురణను గురించియు సభ్యులకెరుక పరచారు.

ఆంధ్ర హోమియోపతి సంఘం యొక్క ఐక్యకతను ఆమోదిస్తూ ఏకగ్రీవముగా తీర్మానించారు.

ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషన్

పసివేదల, డిసెంబరు 20: ప. గో. జిల్లా పసివేదల గ్రామంలో శ్రీస్వామి ప్రజ్ఞానందాజీ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రిజిస్టర్డు కవిరాజ వైద్యమండలి కార్యవర్గ సమావేశం నిన్న జరిగినది. కార్యదర్శి శ్రీ మోహన్ నివేదిక సమర్పించారు.

అధ్యక్షులు స్వాగతమిస్తూ ఎంతో కాలం నుంచి గ్రామాల్లో, పట్టణాల్లో ఆయుర్వేద వైద్యులు ప్రజలతో కలసి మెలసి వుంటున్నారని, రిజిస్ట్రేషన్ [illegible] ఇంతవరకూ రిజిస్ట్రేషన్ చేయకపోవడం విచారకరమనీ, [illegible] సం॥లు లోపువారికి రిజిస్ట్రేషను చేస్తామనడంలో అర్థమేమిటో తెలియడంలేదని, ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలనీ కోరారు. శ్రీ వంగపేట శివస్వామిశాస్త్రిగారు ప్రసంగించారు. [illegible]

దివ్యజ్ఞాన సమాజం

మదరాసు, డిసెంబరు 24: దివ్యజ్ఞానసమాజం 78 వ అంతర్జాతీయ మహాసభ రేపు 26 వ తేదీని అడయారులో ఈ క్రింది కార్యక్రమం అనుసరించి [illegible] ఉదయం గం. 10 [illegible] ఉదయం 8-30 గం॥ ని. [illegible] వ్యాఖ్యానం, ఉ॥ 10 గం. క్రిస్మస్ ప్రార్థన.

గవర్నరుకు, మంత్రికి సన్మానం

బందరు పురపాలకసంఘ నిర్ణయం

బందరు, డిసెంబరు 22: స్థానిక పురపాలకసంఘంవారు నిన్న సాయంకాలం చైర్మను కె. నరసింహారావుగారి అధ్యక్షతన సమావేశమై వచ్చేజనవరిలో ఆంధ్రరాష్ట్ర గవర్నరు ఈపట్టణానికి వచ్చినప్పుడు ఆయనకూ ఈనెల 25 న ఆంధ్రరాష్ట్ర ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఇక్కడికి వచ్చినప్పుడు ఆయనకూ సన్మానపత్రాలు సమర్పించాలని తీర్మానించి అందుకు [illegible] మంజూరుచేశారు. స్వ వి

బందరు పట్టణ ఉపాధ్యాయ సంఘం

బందరు, డిసెంబరు 21: ఈ పట్టణంలోని ఉపాధ్యాయులు సభలు జరుపుకొనడానికొక మందిరం, పఠనగ్రంథాలయాలను నెలకొల్పుకొనడానికి ధనాలు ఏర్పాటు చేసుకోవాలని నిన్న మధ్యాహ్నం బృందావన్ టాకీస్ హాలులో జి. జగన్నాథస్వామిగారి అధ్యక్షతన సభలో బందరు పట్టణ ఉపాధ్యాయ సంఘం వారు తీర్మానించారు. ఉపాధ్యాయుల పరిస్థితులు, ప్రాథమిక విద్యావిధానంలోని కొత్త మార్పులు, సెకండరీ, కళాశాల విద్యావిధానాలలో రానున్న మార్పులను గురించి చిట్టూరి బాలకృష్ణ శాస్త్రిగారు ఉపన్యసించారు. నూతన సంవత్సరానికి అధ్యక్షుడుగా శ్రీ ఎమ్. శివకామయ్య, శ్రీ ఎ. ఎస్. అవధాని కార్యదర్శిగానూ, కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు వి. ఎల్. నరసింహం, విశ్వమోలు సూర్యప్రకాశరావు, కురుమద్దాలి మధుసూదనరావు, కలపటపు సూర్యప్రకాశరావు, దేవరకొండ సత్యనారాయణమూర్తి, దాసరి అప్పారావుగారలు ఎన్నికైనారు. ఈ సందర్భంలో విందుజరిగింది. తరువాత జైహింద్ హైస్కూలు ఉపాధ్యాయుడు సి. హెచ్. రామకృష్ణారావుగారు వ్రాసిన "శ్రీ కృష్ణ చంద్రోదయ" నాటకాన్ని సంఘ సభ్యులు ప్రదర్శించారు.

కాశీ హిందూ విశ్వవిద్యాలయ ఆంధ్రసంఘ రజతోత్సవం

కాశీ, డిసెంబరు 21: కాశీహిందు విశ్వవిద్యాలయ ఆంధ్రసంఘ రజతోత్సవ కమిటీ చైర్మను శ్రీ బి. రామమూర్తి రావుగారిలా విజ్ఞప్తి చేస్తున్నారు.

"కాశీ హిందూ విశ్వవిద్యాలయ ఆంధ్రసంఘపు రజతోత్సవములు ఈ నెల 26, 27 తారీఖులలో జరుపబడును. ఈ సంఘపు పూర్వసభ్యులందరు ఈ ప్రకటనను ఆహ్వానముగా అందుకొని, రజతోత్సవములో పాలుగొని ఉత్సవములను జయప్రదము గావించ ప్రార్థన. పాల్గొనదలచినవారు యీ చిరునామాకు తెలుపప్రార్థన. ప్రొఫెసర్ వై. ఎస్. ఆర్. శర్మ, చైర్మన్ సిల్వర్ జూబిలీ కమిటీ, బనారస్ హిందూ యూనివర్సిటీ, బనారస్-5."

సెప్టెంబరులో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కళాశాల

గుంటూరు, డిసెంబరు 24: జిల్లా విద్యార్థి సంక్షేమ యూనియన్ కార్యవర్గం సమావేశమై సెప్టెంబరు పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు గాను ప్రత్యేక కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానించింది. గుంటూరులో పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులు నెలకొల్పాలనీ, రాయలసీమ కళాశాలలు ఆంధ్రకు అనుబంధం చేయాలనీ, జిల్లాకొక సంక్షేమ పాఠశాల, [illegible] పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయాలనీ కూడ కోరారు.

తూ. గో. జిల్లా పంచాయతీ అధ్యక్షుల అభ్యర్థన

కాకినాడ, డిసెంబరు 18: శ్రీ అ. సుబ్బారావుగారి అధ్యక్షతక్రింద తూర్పు గోదావరిజిల్లా పంచాయతీ అధ్యక్షుల సంఘ కార్యనిర్వాహకవర్గం నిన్న సమావేశమయి గోదావరి వరద గట్టు [illegible] చేయవలెననీ, పంచాయితీల ఎస్టిమేటుల ప్రకారం వారికే పని ఒప్పగించవలెననీ, గోదావరి ఆనకట్టు జలము [illegible] ప్రత్యేక [illegible] ఏర్పాటు చేయవలెననీ, [illegible] గ్రామ పంచాయితీలకు స్వాధీనము చేయవలెననీ [illegible] పంచాయితీల కార్యదర్శులుగా పని చేయించవలెననీ, ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానాలు చేశారు.

గుంటూరు జిల్లాలో నీటి సరఫరా సౌకర్యాలు

తెనాలి, డిసెంబరు 20: జిల్లా కలెక్టరు శ్రీ ఎ. కృష్ణస్వామిగారి అధ్యక్షతన ఆర్థిక సం॥ పు యిరిగేషన్ మహాసభ జరిగింది. [illegible] ప్రవేశపెట్టారు.

శ్రీకాకుళం కళాశాల

మొదటి గ్రేడు కళాశాలగా మార్చాలని అభ్యర్థన

శ్రీకాకుళం, డిశెంబరు 18: ఆంధ్రరాష్ట్ర విద్యాశాఖాధికారి శ్రీ యస్. గోవిందరాజులునాయుడుగారు, కాకినాడ రీజనల్ డిప్యూటీ ఇన్స్పెక్టరు, శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధికారి [illegible] గార్లతో కలసి 14 తేదీని శ్రీకాకుళం మున్సిపల్ హైస్కూలు, గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీ గవర్నమెంటు ట్రెయినింగు స్కూలు, గవర్నమెంటు బాలికా హైస్కూలును చూశారు.

శ్రీకాకుళంలోని గవర్నమెంటు ఆర్ట్సు కాలేజిని ఫస్టు గ్రేడు కాలేజిగా వచ్చే సంవత్సరం నుండి చేసి జిల్లాలోని విద్యార్థులకు బి. ఏ. చదువుకొనే అవకాశం కలిగించుమని కాలేజి సలహా సంఘ సభ్యులు, అధ్యక్షుడు డాక్టరు గౌరెడ్డి వెంకటరావుగారున్ను కోరారు. మ్యునిసిపల్ చైర్మన్ యిప్పిలి లక్ష్మీనారాయణ, డాక్టరు బి. సీతారామారావుగార్లు కాలేజి విద్యార్థుల సంరక్షక సంఘం తరఫున బి. ఏ. తరగతిని వచ్చేయేడు తెరచి ప్రథమ తరగతి కాలేజి చేయమని విన్నవించారు.

శ్రీ రంగారావు నాయుడుగారు సమాధానం చెప్తూ మన రాష్ట్రం బడ్జెటులో తగినంత అవకాశం వున్నపుడు బి. ఎ. తరగతిని ప్రారంభించగలమనీ, కాలేజీస్థాపించుటకు కమిటీ వారు కాలేజీ హాస్టలు నిర్మాణానికి యిస్తామన్న రు 2 లక్షలు పూర్తిగా వసూలు చేసి యుంచాలని చెప్పారు. అట్లు జరిగిననాడు బి. ఎ. తరగతి పెట్టుటకు వీలగునన్నారు.

పండిత పరిషత్తు ఉపసంఘ పంచమ వార్షికోత్సవం

కావలి, డిసెంబరు 22: పండిత పరిషదుపసంఘంయొక్క 5 వ వార్షిక మహాసభ 20 తేది కావలిబోర్డు హైస్కూలులో శ్రీ పి. వి. సుబ్రహ్మణ్య శర్మ (కావలి కళాశాలా పండితులు) గారి యాజమాన్యమున జరిగినది. సభాధ్యక్షులు లోగడ పండిత పరిషత్తు చేసిన కృషిని వివరించి, భావికాలమున పరిషత్సభ్యులు చేయవలసిన కర్తవ్యమును బోధించారు. సభలో పండితులకు యస్. యస్. యల్. సి. నిర్బంధమును తొలగింపవలసినదనియు, 1-1-48 కు పూర్వమునుండి పనిచేయుచుండిన పండితులకు ఎట్టి నిర్బంధమును లేక సీనియరు పదవుల నివ్వవలెననియు, జూనియర్లకు 60-4-120 స్కేలును, సీనియర్లకు 85-5-145 స్కేలును ఇవ్వవలసినదనియు తీర్మానములు కావింపబడినవి. క్రొత్త సంవత్సరమునకు శ్రీ జి. హనుమంతరావు, కేసరి సుందరరామశర్మగారలు అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకొనబడిరి.

ఉమ్మడి విద్యాసంస్థలలో ఆంధ్రవిద్యార్థులకు సౌకర్యాలు

కర్నూలు, డిశెంబరు 23: మద్రాసులోని పాలిటెక్నిక్, టెక్స్టైల్ [illegible] మొదలగు ఉమ్మడి విద్యాసంస్థలలో లోగడ ఏ నిష్పత్తిలో ఆంధ్ర విద్యార్థులను చేర్చుకున్నారో అదే విధంగా ఇప్పుడు కూడా వారిని చేర్చుకోవలసిందిగా మద్రాసు ప్రభుత్వాన్ని ఆంధ్ర ప్రభుత్వం అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

ముందు ఆంధ్రులకు ఈ విద్యాసంస్థలలో వివిధంగా ప్రవేశాది సౌకర్యాలు కల్పించాలనే విషయం గురించి ఈ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఆంధ్రరాష్ట్ర చట్టం ప్రకారం ఈ సంవత్సరాంతంలోగా ఒప్పందం చేసుకోవలసి ఉన్నది.

ఆంధ్ర విద్యార్థులకు ఈ విద్యాసంస్థలు ఎంతకాలమవుటు అవసరమైనదీ కూడా ఆంధ్ర ప్రభుత్వం మద్రాసు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ విషయం గురించి ఈ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సంతృప్తికరమైన ఒప్పందం చేసుకోగలవని ఆశిస్తున్నానని కర్నూల ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు వైద్యవిద్యా పరీక్షలు

విజయవాడ, డిశెంబరు 20: ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు వైద్యవిద్యా పరీక్షలు 1954 సం॥ మార్చి నెల 17 నుంచి 22-వ తేదీ వరకు జరుగును. పాఠ్యక్రమము, దరఖాస్తులకు పరీక్షా కార్యదర్శిగారికి రెండు అణాల తపాలా బిళ్లలు పంపుతూ వ్రాసిన పొందగలరనీ, పరీక్షా దరఖాస్తులు రుసుము ఫిబ్రవరి 15 లోగా చేరవలెననీ, పరీక్షా కార్యదర్శి శ్రీ కంభంమెట్టు విష్ణువర్ధనరావుగారు ప్రకటిస్తున్నారు.

మహాసభలు

ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు మహాసభలు 1954 సం॥ జనవరి నెలాఖరులోగా గుంటూరుజిల్లా తెనాలిపట్టణమున జరుపుటకు ఆహ్వాన సంఘము ఏర్పడినది. పనులు జరుగుచున్నవి. పై సభలయందు 1952, 1953 సం॥ములయందు వైద్యవిద్యా పరీక్షయందు ఉత్తీర్ణులైనవారికి పట్టములు ఇవ్వబడును. పై సభలు జరుగు తేదిలు నిర్ణయము కాగానే, పట్టభద్రులకు ఆయుర్వేద వైద్యులకు, పండితులకు ఆహ్వానములు పంపబడునని శ్రీ కంభంమెట్టు విష్ణువర్ధనరావుగారు ప్రకటిస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర [illegible] సభ, [illegible] కార్యవర్గ సమావేశం [illegible] యీ నెల 28, 29, తేదీల్లో జరుగుతవి.

రాజమండ్రి మ్యునిసిపల్ బడ్జెటు ఆమోదం


రాజమండ్రి, డిశెంబరు 22: పట్టణ పురపాలక సంఘ అత్యవసర సమావేశం శ్రీ ఎ. బి. నాగేశ్వరరావుగారి అధ్యక్షతన నిన్న జరిగినది. కమిషనరుగారు సమర్పించిన 1953-54 సం॥పు బడ్జెటు 54-55 సం॥పు బడ్జెటు అంచనాలను నాలుగు గంటల తీవ్రచర్చ అనంతరం ఆమోదించారు. కమిషనరు శ్రీ సోమిశెట్టి కృష్ణయ్యశెట్టిగారు తమ నివేదికలో ఆర్థికపరిస్థితి తృప్తికరంగా లేదని వివరించారు.


ఆస్తిపన్నుల ఆదాయంలో 80 వేల రూ.లు, మ్యునిసిపల్ రోడ్లు, భవనాల సామగ్రి వగైరాలవల్ల 70 వేలు కలిగిందని తెలిపారు. సాధారణ ఆదాయం రూ. 837012 నుంచి రూ. 789694కు తగగా ఖర్చు రు. 674775 నుంచి రూ. 724785కు పెరిగిందన్నారు.


సభను ప్రారంభిస్తూ అధ్యక్షులు పరిపాలనపట్ల విపరీత నష్టానికి గురి అయినామనీ, ప్రస్తుతం ముందువున్నది లోటు బడ్జెటు మాత్రమేనని అన్నారు. [illegible] శ్రీరాములు, భోగాల సత్యనారాయణ, శ్రీమతి కె. మహాలక్ష్మి, వంకాయల సుబ్బారావుగార్లు నీటిసరఫరా అభివృద్ధి ఆవశ్యకత వివరించారు. శ్రీ మోత రామస్వామి అయ్యగారి చిరంజీవి, మట్టాల కుంచయ్య, బోడుల వీరభద్రరావు, భోగవల్లి వెంకటస్వామి, పప్పు అప్పలస్వామి, శ్రీమతి పేరునూరి శేషమ్మ, యం. వి. శాస్త్రి, వై. వి. రమణయ్య, అకుల సుబ్బారావుగార్లు చర్చలలో పాల్గొన్నారు. అధ్యక్షులు తమ ఉపన్యాసంలో ఇంజనీరింగు శాఖవారు మరింత శ్రద్ధ వహించాలని కోరారు.


పిదప బడ్జెటు ఆమోదించబడింది.


(స్వ. వి.)


అలహాబాదు నుంచి వెలువడే "లీడర్" పత్రికకు సంపాదకులుగా పనిచేస్తున్న సందర్భంలో శ్రీ శ్రీ. ఈశ్వరదత్తుగారికి ఢిల్లీ పత్రికా విలేకరులు విందులో ఇచ్చినప్పటి దృశ్యం.


ఆంధ్రరాష్ట్ర మొట్టమొదటి యూనివర్సిటీ కాంగ్రెసు ఎనిమిదవ మహాసభ ప్రతినిధులు, ముఖ్యులు సంఘాల సమావేశంలో పాల్గొన్న దృశ్యం.


ఆంధ్ర ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులుగారు ఇటీవల రామచంద్రపురం విచ్చేసినపుడు రాజా కాకర్లపూడి రామచంద్రరాజుగారు సన్మానించినప్పటి దృశ్యం.


రాజమండ్రి వీరేశలింగం హాలులో ఇటీవల శ్రీ దాసు సత్యనారాయణ కవిగారిని సన్మానించినప్పటి దృశ్యం. (కూర్చున్నవారు) శ్రీ దాసు సత్యనారాయణ, ... బంగారయ్య, ... వెంకటరెడ్డి, ... పాల్గొన్నారు.


కేంద్ర బ్రాడ్‌కాస్టింగ్, సమాచారశాఖమంత్రి డాక్టర్ బి. వి. కేస్కార్ ఇటీవల మద్రాసులోని రసికరంజని సభలో సంగీతపరిషత్తు సభను ప్రారంభించినప్పటి దృశ్యం.

శ్రీకాకుళం జిల్లాలో మైనరు ప్రాజెక్టులు

శ్రీ బెండి కూర్మన్న విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 21: శ్రీకాకుళం జిల్లాలో మైనరు ఇర్రిగేషను పనులకు కోటిరూపాయలు మంజూరు చేయవలసినదిగా బెండి కూర్మన్నగారిలా విజ్ఞప్తి చేస్తున్నారు.

"బహుకాలకృషి ఫలితముగా శ్రీకాకుళం విశాఖ జిల్లాలలో వంశధార రిజర్వాయరు స్కీముగాక ఇతర చిన్న అనకట్టలకు ఎస్టిమేటులు తయారై ప్రభుత్వ మంజూరునకు సిద్ధముగానున్నవి. దరిమిలా 5 కోట్ల రూపాయలు, వెనుకపడ్డ ప్రాంతాల అభివృద్ధి కొరకు ఆంధ్ర రాష్ట్రానికి కేంద్రము మంజూరుచేసింది. ఆంధ్రలో రాయలసీమ జిల్లాలు విశాఖ శ్రీకాకుళము జిల్లాలు వెనుకబడిన జిల్లాలు. అందు విశాఖ శ్రీకాకుళం జిల్లాలలో అడవులు ఏరులు, మంచి సారవంతమైన నేల గలవు గాన శ్రీకాకుళంజిల్లాకు ఒకకోటి విశాఖజిల్లా కొకకోటి రూపాయలు మంజూరుచేయుటకు న్యాయం.

నాగావళినదికి నారాయణపురము వద్ద అనకట్ట కడితే చీపురుపల్లి, పాలకొండ, శ్రీకాకుళం తాలూకాలలో 9300 యకరాలు అదనముగాను, 24000 యకరాలు యిపుడున్నది నీటిపారుదల క్రిందికి వస్తుంది. 81,18000 రూ. ఖర్చగును.

నాగావళికి నాగూరువద్ద కుడిప్రక్క కాల్వ త్రవ్వించితే, యిపుడున్న 6880 యకరాలు గాక అదనముగా 2640 యకరాలు 17,62,000 రూపాయల ఖర్చుతో సాగు కాగలవు.

మామిడిపల్లిగెడ్డ అనకట్టవలన 1884 యకరాలు కొక్క క్రొత్తగా 5847 యకరాలు సాగవుతవి. దీని నిర్మాణానికగు ఖర్చు 16,78000 రూపాయలు మాత్రమే. వేగావతి అనకట్టవల్ల 4000 యకరాలు గాక క్రొత్తగా 1500 యకరాలు సాగగును. దీనికగు ఖర్చు 16,60,000 రూపాయలు.

పాడిగాం ప్రాజక్టు (సోంపేట తాలూకా) మహేంద్ర తనయను నిర్మిస్తే ప్రాతవి 3200 యకరాలు క్రొత్తవి 800 యకరాలు సాగవుతవి. దీనికగు ఖర్చు 12,76,000 రూ. అనగా మొత్తం 94 లక్షల 89 వేల రూ. లలో 35 వేల యకరాల భూమికి నీరు పుష్కలంగా యివ్వవచ్చును. 2.6% వడ్డీ గూడ గిట్టును.

ఇవే ఒక కోటిరూపాయలు విశాఖ జిల్లాలోను ఖర్చు చేయవచ్చును. వంశధార రిజర్వాయరు దీనివిమదకోట్లగును. 44 లక్షల జనాభా గల ప్రదేశానికి పది కోట్లు ఖర్చుచేయుట యేమంత పెద్ద విషయముకాదు. ప్రభుత్వము యీ మొత్తాలను మంజూరు చేస్తుందని ఆశిస్తున్నాను."

మదరాసు ధరలు

మదరాసు, డిశంబరు 25:

బంగారు-వెండి సెటమధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డుబోస్కు సేల్సుటాక్సుతో సహా రు. 56-14-0

పెట్లాబంగారు తులం	రు. 83-4-0
నూతన బంగారు	రు. 81-12-0
సీమవెండి తులం100 కి రెడీ	154-0-0
చిల్లర ధర	రు. 1-9-0

వేరుశనగ:

(581 పా॥ 1-కి ఎక్సుపోర్టు గిత్తంకులు మెషీన్- సేల్సుటాక్సుతో సహా) రు. 154-0-0-159

వేరుశనగనూనె ఎక్సుపెల్లర్ ఓలో 3% (600పా.) రెడీ చిల్లరధర	రు. 307-0-0
వెంకాయనూనె (87½ పౌనులు గల) అంబుమార్కు	రు. 33-0-9
ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా	33-4-9
రాజా బ్రాండ్	రు. 32-12-9

ఉమ్ముడం

800 పౌనులు గల బాగాకు ఒకటికి తిరుపురాను రు. 270-0-0

వేఱుశెనగ జాక్వెబర్ బ్రాండ్ 37½ పా. 21-0-9

క్రీడారంగం

సౌత్‌జోన్ యూనివర్సిటీల టెన్నిస్

ఉస్మానియా గెలుపు

హైదరాబాద్, డిసెంబరు 24: ఇక్కడ ఈ వేళ ప్రారంభమైన సౌత్‌జోన్ యూనివర్సిటీల టెన్నిస్ తొలి రౌండు పోటీలలో ఉస్మానియా, మైసూరు, సింహళం యూనివర్సిటీ జట్లు సులభ విజయాలను సాధించినవి.

ఉస్మానియా ఆంధ్రను ఒక్క గెలుపుకూడ ఇవ్వకుండా ఓడించింది (3-0) షఫీఉద్దీన్ బాబూఖాన్ ఎం. ఎస్. జగన్నాథన్ను (6-2,6-2), ఆసీఫ్ కాదరీ హరనాథ్ బాబాను (6-1,6-1), షఫీఉద్దీన్, ఆసీఫ్ కాదరీలు కె. ఎస్. విద్యాసాగర్, జగన్నాథంను (6-2,6-2) ఓడించారు. మైసూరు కేరళను (3-0), సింహళం గుజరాత్‌ను (3-0) ఓడించినవి.

నేషనల్ టెన్నిస్ పోటీలు

కలకత్తా, డిసెంబరు 24: ఈ వేళ అఖిలభారత లాన్ టెన్నిస్ పోటలలో 15 సింగిల్సు, 7 డబుల్సు పోటీలు పూర్తి అయినవి.

మద్రాస్ నంబర్ 2 ఎస్. విష్ణుమోహన్ రెండవ రౌండులో కూడా గెలిచి మూడవరౌండుకు వచ్చాడు. నిన్న సింగిల్సు తొలిరౌండులో ఓడిపోయిన ఎం. వి. జి. అప్పారావు ఈ వేళ డబుల్సు మొదటి రౌండులో ఆర్. కె. రాంతో కలిసి ఇ. వి. శీక్. డి. ఎస్. నాట్యూస్‌లను ఓడించాడు.

యూనివర్సిటీల క్రికెట్ సెమి ఫైనల్సు

మద్రాసు, డిసెంబర్ 24: సౌత్‌జోన్ యూనివర్సిటీల క్రికెట్ సెమిఫైనల్సు పోటీ నేడిక్కడ లయోలా కాలేజిలో బొంబాయి, ఉస్మానియా లమధ్య ప్రారంభమయింది.

ఉస్మానియా మొదటి ఇన్నింగ్సు 173 పరుగులకే పూర్తి అయింది. బొంబాయి 5 వికెట్లకు 116 పరుగులమాత్రం సాధించక లిగింది. సెంట్రలిమీద ఈ వేళ ఆటలో బౌలర్ల ధాటి ఎక్కువగానున్నది. బొంబాయి బౌలర్లలో బి జె. గోవాడియా 30 పరుగులకు 15 ఓవర్లలో 5 వికెట్లనూ, హార్డికర్ 47 పరుగులకు 3 వికెట్లను తీసుకున్నారు. ఉస్మానియా బౌలర్లలో అఫ్జల్ అహమద్ 9 ఓవర్లలో 30పరుగులకు 4 వికెట్లను తీసుకున్నాడు.

బాటింగులో ఉస్మానియా తరఫున రబ్బానీ 77, ఐబారా 47, బొంబాయి తరఫున ఎం. ఎల్. ఆప్టే 40 చొప్పున రికార్డు సాధించారు.

మొదటి ఇన్నింగ్సు:- ఉస్మానియా- బి. వి జోషీ 1, లా కేండర్ రాజ్ 0, ఖలీలుర్ రహమాన్ 4, వసీరుద్దీన్ 9, ఎ. రబ్బానీ 77, డబ్లియు. ఎ. హమీద్ 11. నాజీర్ 0, ఎస్. ఐబారా 47, మోహన్ 9, అఫాజ్ అహమద్ 0, మిఠావాలా (అవుటు కాలేదు) 4, ఎక్స్‌ట్రాలు 11, మొత్తం 173.

బొంబాయి—ఎం. ఎల్. ఆప్టే 40, ఎ. ఎల్. ఆప్టే 28, రంగా 28, తిమానే (అవుటు కాలేదు.) 18, బి. పి. గుప్తే 1, వై. కె. శేలే 0, హెచ్. బి. ఇబ్రహీం (అవుటు కాలేదు.) 0, ఎక్స్‌ట్రా 1, మొత్తం 116.

కామన్వెల్తుజట్టు మొదటిగెలుపు

జోర్హాట్, డిసెంబరు 24: ఇండియా క్రికెట్ క్లబ్ సిల్వర్ జూబిలీ సందర్భంలో ఇక్కడ పర్యటిస్తున్న కామన్వెల్తు క్రికెట్ జట్టు నేడిక్కడ తమ పర్యటనలో మొట్టమొదటి గెలుపును సాధించింది. ఈ జట్టు అస్సాం గవర్నరు జట్టును ఇన్నింగ్సుపైన 151 పరుగులతో ఓడించింది. ఇంతవరకు ఆడిన 18 పోటీలలో కామన్వెల్తుజట్టు మూడింట్లో ఓడిపోయింది. మిగిలినవన్నీ డ్రా అయినవి.

పొట్టి శ్రీరాములు మెమోరియల్ ఫుట్‌బాల్

రాజమండ్రిలో శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ క్లబ్బు అధ్వర్యాన డిసెంబరు 25 వ తేదీనుంచి పాలిగవర్నమెంటు కాలేజి గ్రవుండ్సులో, గోల్డ్ కప్ పోటీలు జరుగుతున్నవి.

పోటీలలో బెంగుళూరు బూస్, పదరళ్ రైల్వే (మద్రాసు), 9 వ గూర్ఖా పటాలం, శికందరాబాదు బూస్, కోలార్ గోల్డ్ ఫీల్డ్సు, ఖరగ్‌పూర్ ఆంధ్రా స్పోర్టింగ్ క్లబ్, బళ్ళారిమాక్ స్టేడియం, పూనా సెంట్ జేవియర్సు ఫుట్‌బాల్ క్లబ్, ఇండిపెండెంట్ ఆంధ్ర స్పోర్టింగ్ యూనియన్ జట్లు పాల్గొంటున్నవి. కర్నూలు, గుంటూరు, రాజమండ్రి, ఏలూరు, వాల్తేరు, విజయవాడ, కాకినాడ, అలూరు మొదలైన వివిధ ఆంధ్రప్రాంతాలనుంచి మరి 24 జట్లు పాల్గొంటున్నవి.

రషీద్ మెమోరియల్ పోటీలు

వరంగల్, డిసెంబర్ 22: గడచిన వారం రోజులుగా హనుమకొండ హైస్కూలు గ్రౌండ్సులో జరుగుచున్న ఆల్ ఇండియా రషీద్ మెమోరియల్ టోర్నమెంట్సు నేటికి సమాప్తమైనవి. ఈ క్రింది టీములు ఆయా ఆటలపోటీల ఫైనల్సులో గెలిచినారు.

బాడ్ మింటన్ ఫైనల్సు: ఏ. కె. రాజు మెమోరియల్ ఒడిశాపుర వారు విన్నర్సుగా వచ్చారు. వీరి టీములో ప్రఖ్యాత బాడ్‌మింటన్ ఆటగాడు

అఖిలాంధ్ర ఉర్దూ మహాసభ

బందరులో జనవరి 16,17 లలో

మ్యాథిలీ, డిశంబరు 23: అఖిల ఆంధ్ర ఉర్దూ మహాసభ చతుర్థ వార్షికోత్సవం బందరులో జనవరి 16, 17 తేదీలలో జరుగుతుందని సభ కార్యదర్శి మహమ్మద్ గలిబ్ షిదాయ్ వ్రాస్తున్నారు.

ఈ సభను పార్లమెంటు సభ్యులు డా॥ ఎస్. ఎం. జయసూర్య ప్రారంభించేస్తారు. ముల్లా అబ్దుల్లాభాయ్ అలిహిరాలీ అధ్యక్షత వహిస్తారు. శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు, అహ్మద్ సత్రి (అఖిలభారత ఉర్దూ మహాసభ అధ్యక్షులు) హైదరలీఖాన్‌లు సభలో ఉపన్యసిస్తారు.

ఈ సభలో ఆంధ్రదేశంలోని ముస్లిముల విద్యాసమస్యలు చర్చింపబడతవి.

శ్రీ జె. పిచ్చయ్యగారు పాల్గొన్నారు. ఈ టీములో అడిరన్నర్సుగా వచ్చిన ఆర్. ఆర్. సి. సికింద్రాబాద్ వారు కూడా మంచి ఆటగాళ్ళను ఎరితెచ్చుకొన్నందున ఆడిన వాళ్లు ఆటలు సమానస్థాయిగానే కనుపించినవి. అయినను ఆర్. ఆర్. సి. వారు ఒక్క గేము మాత్రమే గెల్చి మిగిలిన మూడు గేములూ ప్రతిపక్షానికి ఓడిపోయినారు.

వాలీబాల్ లో రెడ్డి హాస్టల్ హైదరాబాద్ టీము విన్నర్సుగాను ఆంధ్ర అథ్లెటిక్ గుంటూరు టీము వారు రన్నర్సుగాను వచ్చిరి. గుంటూరు టీము వాలీబాల్ ఆటను చూచినంత ఉత్సాహంతో మరో ఆటను అచ్చట సమావేశమయిన వేలాది ప్రజానీకం చూడలేదు. వీరిపై రెడ్డిహాస్టల్ విజయము అందరనూ ఆశ్చర్యపరచింది.

హాకీ మద్రాసు ఎవర్ మెర్రీ క్లబ్బు వారు, విన్నర్సుగాను, ఆర్. ఆర్. సి. ఎల్లోస్ సికింద్రాబాద్ వారు రన్నర్సుగాను వచ్చారు.

కబాడీ (చెడుగుడు)లో గోగినేని పిచ్చయ్య మెమోరియల్ టీము మానికొండ (కృష్ణాజిల్లా)వారు విన్నర్సుగాను మలక్‌పేట అసోసియేషన్ హైదరాబాద్ వారు రన్నర్సుగాను వచ్చారు.

ఫుట్‌బాల్ ఆటలో డి. బి. ఆర్. మిల్సు సికింద్రాబాద్ వారు విన్నర్సుగా ప్రకటించబడినారు. వీరితో ఆడవలసిన టీము ఆడలేదు.

ఆంధ్ర వ్యాయామ కళాశాల స్పోర్ట్సు

విజయవాడ, డిశంబరు 22: ఆంధ్ర వ్యాయామ కళాశాల రెండవ ప్రాజెక్టు స్పోర్ట్సు డిశంబరు 18, 19 తేదీలలో జరుపబడినవి. కళాశాలలోని "గోపాలస్వామిహాసు" విద్యార్థులు ఈ పోటీలను నిర్వహించారు.

"బలపతిహాసు" విద్యార్థి శ్రీ జె. కృష్ణారావుకు చాంపియన్‌షిపు లభించినది. "దాసుహాసు"కు ఛాంపియన్‌షిపు లభించినది. కళాశాల ప్రిన్సిపాలు శ్రీ ఎ. కె. సింహగారు అధ్యక్షతవహించి నిర్వాహకులను అభినందించారు.

గోపాలస్వామిహాసు మేనేజరు శ్రీ వి. పాంబశివరావుగారి వందనములతో పోటీలు ముగిసినవి. (స్వ. వి.)

రేడియో

ఆదివారం, డిశంబర్ 27

విజయవాడ

ఉ॥ 6.55 స్వాగతం, 7 తెలుగువ వా॥ 7-15 మద్రాసు (బి) వలె, 7-30 మద్రాసువలె, 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మద్రాసు వలె, 1-30 మద్రాసు (ఎ) వలె, 1 40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 బొమ్మరిల్లు.

సా॥ 5-30 సంగీతోత్సవం (మద్రాసునుంచి రిలే), 6 గీతావళి: ఎమ్. బాలమురళీకృష్ణ, 6-15 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-20 భజన్ (రి), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఇమామ్ రఫీక్ ఖాన్: అగాహ్, 8 సంగీతోత్సవం (మద్రాసునుండి రిలే), 8-50 పార్లమెంటు కార్యక్రమ సమీక్ష (ఆంగ్లప్రసంగం), 9 ఆంగ్లమున వా॥ 9-15 గీతావళి: ఎమ్. బాలమురళీకృష్ణ 9-30 సంగీతోత్సవం.

మద్రాసు (ఎ)

ఉ॥ 6-55 స్వాగతం, 7 వాద్యసమ్మేళనం, 7-15 తమిళమున వా॥ 7-30 ఉదయగానము (రి), 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 ఎస్. ఆర్. గానసరస్వతి 1-30 గీతమంజరి (రి), 1-40 హిందీలో వా॥ 1-50 గీతికాహారం (రి), 2 తమిళమున వా॥ 2-10 గానమంజరి (రి), 2-30 గీతికౌతుకం, 3 నాగర్‌కోయిల్ యస్. హరిహరన్ (గాత్రం), 4 వాగ్దానం (మళయాళ నాటిక), 4-15 తెలుగు తిరు అదృష్ట (కన్నడ నాటిక) 4-30 పాశ్చాత్యసంగీతం (రి)

సా॥ 5-30 సంగీతోత్సవం 6 ఆంగ్లమున వా॥ స్థానికప్రకటనలు, వాతావరణం (ఆంగం) 6-10 ఎస్. భామ, ఎస్. రాధ (జంటగాత్రములు) 6-45 పి. ఆర్. రత్నం 7-15 తమిళమున వార్తలు 7-30 సంగీతోత్సవము 9 ఆంగమున వా॥ 9-15 మద్రాసు (బి) వలె 9.45 పాశ్చాత్య సంగీతం (రి).

మద్రాసు (బి)

ఉ॥ 6-55 మద్రాసు (ఎ) వలె 7 తెలుగున వా॥ 7-15 జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం (రి) 7-30 పిల్లలకార్యక్రమం (తమిళం) 8 మద్రాసు (ఎ) వలె.

మ॥ 1 మద్రాసు (ఎ) వలె 1-30 ఆంగ్లమున వా॥ 1-40 పి. ఎ. పెరియనాయకి (రి) 1-50 తెలుగున వార్తలు 2 వేణువు విలయవిద్వాంసుడు 2-15 ఆటవిడుపు 3 నాగర్‌కోయిల్ యస్. హరిహరన్ (గాత్రం) రాధ, జయలక్ష్మి (రి) 4.15 ఎం. సత్యం 4-30 మద్రాసు (ఎ) వలె.


సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె 6.10 వీణ బాలంగి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మద్రాసు (ఎ) వలె 9-15 సంగీతోత్సవం.

హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్ (రి) 7 తెలుగున వా॥ 7-15 డి. పార్వతి (గాత్రం) 7-45 ఎం. హెచ్. ఖాన్ ఘజలే 8 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 9-30 సి. హెచ్. భీమశంకర రావు ద్రుపద్ హిందోళ్ 8-45 మహమ్మద్ ఖాన్ తిల్లా 9 ఆహాబహో పిల్లల కార్యక్రమం 9-45 బాల వినోదం.


మ॥ 12.30 మిశ్రజాతిగానే (రి) 12-50 మరాఠీలో వార్తలు 1 సి. హెచ్. భీమశంకరరావు ఖయాల్ 1-30 గీతమంజూష (రి) 1-50 తెలుగున వా.

సా॥ 5-30 మహమ్మద్ ఖాన్: ఘజల్, మరాఠీలో కార్యక్రమం 6-30 గీత్ (రి) 6.40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ 7 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ సామగానము జి. లక్ష్మీకాంతయ్య: 7-45 కన్నడమున వార్తలు 8 డి. పార్వతి 8-30 బాలభటోద్యమ కార్యక్రమం (ఆంగ్లం) 9 ఆంగమున వా॥ 9-15 ఉర్దూలో వా॥ 9-30 హవాహా ప్రాచీన సంగీత్ నిర్వహణ: గోవిందరావ్ బాత్తే 10 సి. హెచ్. భీమశంకరరావు: ఖయాల్.


దక్షిణ రైల్వే

1954 జనవరి 1 వ తేదీనుండి మద్రాసు బార్బర్, ... ఆఫీసులందు వ్యాపించిన ... వాటి చేయుట ... చేయబడును.

మద్రాసు } ... ... , జనరల్ మేనేజర్
23.12.53 } ... ...


కావలెను

మా ప్రత్యేక, ఉద్యోగాల కార్యెట్లు, సంబంధ పత్రాలకు అర్హత పొంద ... ... కావలెను. ఆర్. వెంకటరెడ్డి ... (తూర్పు మార్గం)

కావలెను

... ... Indian dominion airways Ltd., 6/3 Madan Street, Calcutta.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.